The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

తూప్రుబజారు, హైద్రాబాదు, (దక్కన్.)

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపఁబడును

సం॥ చందా రూ ౬-౦-౦ అర్థ ,, ,, ౩-౦-౦ విడి ప్రతిక ౦-౧-౦	**GOLKONDA PATRIKA** HYDERABAD, Dn. MONDAY 12-11-1934	ప్రాతపత్రికకు వెల ప్రత్యేకము

103482

సంపుటము ౯ } శా.శ.౧౮౫౬ శ్రీభావనామసం॥ కార్తీక శు॥ ౬ సోమవారము ౧౨-౧౧-౧౯౩౪ { సంచిక ౫౦

తుంగభద్రా ప్రాజక్టు

ప్రభుత్వప్రకటనశాఖవారిట్లు తెలుపుచున్నారు:—

పైవిషయమునుగూర్చి అనేకపత్రికలు భిన్నాభిప్రాయములు ప్రకటించెను. వానినన్నిటిని జూడగా పైకార్యమున కు హైద్రాబాదువారే ఆటంకపరచినటుల స్ఫురించును. ౨౮ అక్టోబరు సన్ ౧౯౩౪ తేదినాడు కోటిరెడ్డిగారును వాసుశాసన సభలోకూడా ఆదే అభిప్రాయము వెల్లడించెను. అభిప్రాయము స్ఫురించునట్లు హిందూపత్రికలో ప్రకటింపబడినది. కాని హైద్రాబాదువారు యెంతమాత్రము భంగకారకులు గారు. న్యాయముగా ఏయేప్రభుత్వమునకు ఎంతనీరు కావలయునో అంతతెప్పర పంచుకొనవలెనవియే హైద్రాబాదు కోరినది. ఇంతకుపూర్వము, శీ శ. ౧౮౯౨ ప్రకారము యేయొడంబడిక యున్నదో దానిప్రకారము తమకెక్కువ కావలెనుతమకెక్కువ కావలెనని మద్రాసు మైసూరు ప్రభుత్వములవారు ఒకేవిధముగా కోరిరి తుట్టతుదకు ఆసమావేశము నిరర్థకమాయెను. ఒడంబడిక రద్దుప్రకారము కావలెనని రెండు ప్రభుత్వములపంచాయితీసంఘము వలన పరిష్కరించవలెననియేర్పాటుచేసుకొనిరి. కావున ఒడంబడికతో హైద్రాబాదు ప్రభుత్వమువారికేమాత్రము సంబంధము లేదు. తుంగభద్రనీరు న్యాయముగా భాగించుకొనవలెను. స్నేహపూర్వకముగా పరస్పరసంఘము మేర్పాటుజేసుకొని పరిష్కరించుకొనుటకు శ్రద్ధవహింపవలెను అని హైద్రాబాదువారిమతము

సహకారిసంఘ సమావేశము

౨౯ అక్టోబరు సన్ ౧౯౩౪ ఫస్లిరోజు సాయంత్రము ౭½ గంటలసమయమున నిజాంకళాశాలలో పైసభసమావేశమైనది. ఈసభలో పెద్దయుద్యోగులు మరియువకీళ్లుకూడ పాల్గొనిరి. నవాబుమెహదీయారుజంగుబహద్దరుగారు అధ్యక్షతవహించిరి మొట్టమొదట మహారాజాబహద్దరుగారి కవనగీతము పార్థనయుంపై వర్తకాభివృద్ధివ్యవసాయాభివృద్ధి, సహకార సంఘము పైయున్నదని శ్రావ్యముమధురముగా పాడిరి. తర్వాత అధ్యక్షులవారు యింకకొందరుప్రముఖులు ఉపన్యసించిరి.

అనాథ శరణాలయము

(౧౯) సంవత్సర సమావేశము

౧౫ సన్ ౧౩౪౪ ఫస్లీరోజు రాత్రి గంటలసమయమున సమాజముకాగలదు. తర్వాతిషబ్బుమరాజాపండుగనుగూర్చి ఉపన్యాసముజరుపబడును. ౧౧ గంటలనుండి ౧౧ గంటలవరకు ఖురానుపరీక్షపఠనకాగలదు. ౧౧ గంటలనుండి ౧౨ గంటవరకు నవాబుసాహెబ్ ౧నుండి ౨ గం.వరకు వస్త్రదానములు అన్నదానముకాగలదు. ౨ గం.నుండి ౩ గం.వరకుతహాజీమసమాజ ౩ గం నుండి ౪ గం.వరకుగీతములు. తర్వాత హజరతుయూసపుసాహెబ్‌గారిదర్గాలోనమాజుకాగలదు.

హరిజనుల ప్రతినిధి

ఆంధ్రజనకేంద్రసంఘ కార్యదర్శిగారు ఈక్రింది ప్రభుత్వాజ్ఞను ప్రభుత్వమువారియెడ కృతజ్ఞతసూచకముగా ప్రకటనార్థము మాకంపియున్నారు.—

సింసర్కారి మహకమే మాతమదీ యానియాతు సర్కారిఆలీ తా॥ ౨౦ ఆబాను ౧౩౪౪ ఫ, నిషాన్ ౨౬

మహారాజాబహదరు సదరెఆజంగారి ఆజ్ఞానుసారము శ్రీయుత అరిగెరామస్వామిగారికి —

విషయము

పురపాలకసంఘమున ప్రభుత్వపక్షమున ప్రతినిధి నేర్పరచుట

పైవిషయములో మీకు తెలుపునదేమనగా హైదరాబాదు నగరము యొక్క పురపాలకసంఘమున సభ్యులుగా నుండుటకై మీరు ఏర్పాటుపడియున్నారు. కనుక యీసంకతి మీకు తెలియచేయనైనది

మదద్గారె మాతమద
సియాసియాత్

ఉస్మానియా కళాశాల ద్వితీయసంవత్సర మహాసభ

౧౫ దెసెంబర్ ౧౩౪౪ ఫస్లీరోజున ఉదయము ౧౦ గంటలనుండిపగలు ౧½ గం॥వరకు, ౧౬ తేదియసాయంత్రము ౪నుండిపగలు ౭ గం॥వరకు ఉపన్యాససభజరుగును. ప్రధాన మంత్రులైన మహారాజాబహద్దరుగారిచే యారంభింపబడును, మిస్టరుఅక్బరు ఆలీఖాన్‌సాహెబి యే(ఉస్మానియా)ఎల్ ఎల్.బి ఆనరిజు(లండన్) బ్యారిస్టరుఅట్లా శాసనసభప్రతినిధిగారి అధ్యక్షతక్రింద సభలు జరుపబడును. యీసభవిద్యార్థులపురోభివృద్ధికి మార్గదర్శమగుగాక!

మా చిన్నకథ

అనఘ, వదినె.

(శ్రీ కరిచేడు హేమాద్రి సత్యనారాయణరావు సికిందాబాదు (దక్కన్)

„వదినెగారూ, అన్నము పెడుతారా?"

„ఇంతసేపా? వేళకు వడివుండక"

„నీళ్ళకు చెఱువుకువెళ్ళాను. వర్షం వస్తూవున్నందువల్ల రావడానికి ఆలస్యమైంది"

„వానకొవస్తే కరిగిపోతావుగా? కావలిస్తే పెట్టుకోతిను"

రాముడు మారుమాటాడలేదు మధ్యాహ్నము ఒంటిగంటయైనందున క్షుద్బాధకు తాళలేక వంటయింటిలోనికి వెళ్లి తానే వడ్డించుకొని భుజించి, పాత్రలను కడిగిపెట్టి, బయటికివచ్చి ఆరుగుమీదకూర్చుండి యేవోపత్రికలను చదువుకొనుచుండెను అంతలో— ఒరేరామా" ఏమన్నయ్యా? ఏమిచేస్తావు, పండితుడు పేపరుచదువుతావేమిటి గా? నీయేడు తెల్లవారితే, తెలుస్తుందిలే, పెద్దాలుపైనలు చదువు చేతమిచ్చి, ఫ్రస్త కాలిప్పించి చాలైయ్యింది పాస్సైతేసరె, లేకపోతేచూడు!" అన్నాడు రామునిఅన్న కాశీరావు అంతలోననే,

„ఒరేరామా"

„ఏమి వదినెగారూ!"

„విలుచున్నా వేమిచూస్తూ వానపడుతూంది. ఆకట్టెలు తెచ్చి లోగా వేయి"

„అలాగే"

౨

అదివరము ఫలితములు తెలియునని బహుసంతోషముతో విద్యార్థులందరు, బడికివెళ్లుచుండిరి. నేనుపాస్సైతే ఆంజనేయునకు రెండు టెంకాయలను కొట్టించెదనని యొకడు. నేపాసైన అందరికి జల్సాయిప్పించెదనని, మరియొకడు, యీవిధముగ విద్యార్థులు పెక్కురు పెక్కుమాటలవాడుచు, గుంపులుగుంపులుగాచేరి పాఠశాలకు వెళ్ళుచుండిరి మనరాముడు మాత్రము ఒంటరిగ యేమో యోచించుకొనుచు పోవుచుండెను.

రాముడు, తల్లిదండ్రులు గతించినంతన అన్నయొద్దనుండెను. అన్నయనగా, శ్రీరాముడు తన తమ్ములయందు యెంతదయగలిగియుండెనో అంతనిర్దయగలవాడు మా రామునిఅన్న పాపము! పిన్న తమ్మునది మొదలు యింటిమీదగా యింటిపనులన్నిటిని మనరాముడే చేయుచుండెను అన్నమాటల [illegible] తన శక్తికొలది చదువుచెప్పి [illegible] యుపాయముల సంపాదించి అన్నకిచ్చుచుండెను [illegible] తనయందు విసుగుతేని ప్రేమలేదు [illegible] భయపడి అతనిఅన్న రాముని తనయింటనుంచుకొని ఆ ఇంటిపనులకు గోముఖ వ్యాఘ్రమునకై వర్తించుచుండెను

పరీక్షాసమయమునందు తనకు జబ్బుచేసినందున చక్కగాచదువుటకు వీలుకాలేదు అందుచేతాను ప్యాసగునో, కానో, యనుసంశయము రామునిని బాధించుచుండెను „ప్యాసుకాకపోతే [illegible]" అనితనఅన్న [illegible] తాను అంతవేకొబోలు. అతడు [illegible] మెల్లగా నడచిపోవుచుండెను. అంతలో నొక స్నేహితుడొడు బడినుంచివచ్చుచు „రామా నీవు ప్యాసుకాలేదు. నీ పేరు బోర్డుమీద లేదు" అనిచెప్పెను.

ఆమాటవిన్న లక్షణంబున రామునికి నోటరత్తరాలేదు. గొంతుపెద్దరాయి అడ్డుపడినట్లు యేడ్వబోయినను కంచమేని యేడ్పురాకుండెను. నాలుకయెండిపోయెను దేహమంతయు వణకజొచ్చెను హృదయమందలి చింతాగ్నిభగ్గుమనిమండి సుందరకదనారవిందమును నిమిషమాత్రంబున మాడ్చివేసెను. [illegible] యుకనిక [illegible] గట్టయ్యెను ఇకతన అగ్రజుడు తనను యింటనుంచుకొనడని గట్టిగనమ్మెను. విశాల ప్రపంచమున అనాథుడగుతన్ను రక్షించువుణ్యాత్ములెవ్వరులేరైరే? [illegible] చింపసాగెను

ఇంతలో యకనిబడి యుపాధ్యా [illegible] [illegible] కాశీరావుతో [illegible] [illegible] యుపాధ్యాయులందరి

యెడల బహువిధేయతగలవాడు, గుణశుశ్రమణియనుచు చెప్పి యింకొకసంవత్సరము చదివించినపక్షమున తప్పక ప్యాసుకాగలడని, రాముని గుణసామర్థ్యముల కొనియాడి వెళ్లిపోయెను.

„కొండలన్నియుపిండి గొట్టవచ్చు! కఠినచిత్తునిమనసు కలిగింపగా రాదు" యను నేనుడుని పాఠకమహాశయులకు తెలియునిడికాదు విషాకరణముగా మాటికిమాటకి తనభార్య రాముని దూషించుచుండుటను వినుచు దయారహితుడై తానుగూడ అందుపాల్గొను కాశీరావుకు, తానొక్కటేతనతమ్మునకొక్కటి పెట్టించుచుండిన కాశీరావుకు ఎండవానలనక యేమేవోపనుల చెప్పుపెట్టి రక్తముతరమైన [illegible] తమ్ముడగు రాముని [illegible] కాశీరావుకు అగ్రజనేనయందు సౌమిత్రిని మఱపించు తనతమ్ముడగు రామునియందు యింతుకేని దయలేని కఠినశిలాసదృశ హృదయుడగు కాశీరావుకు, ఆయుపాధ్యాయుడు చెప్పినపల్కులు యింతకేని నచ్చలేదు అతడు రాముని వెడలగొట్టుటకు యిట్టి అమూల్యకారణంబునకై వేచియుండెను.

„రాముడు ప్యాసుకాలేదు' అన్నవాక్యములు విన్నతోడనే రౌద్రాకారుడై మండిపడిరేచెను నిప్పునకు గాలిసహాయమైనట్లు వదిన ప్రజ్వరిల్లి, గగనంబునకెగయు జ్వాలలుగలదగునట్లు యతని భార్యయింటిలోనుండి „మనమెంత కష్టపడి డబ్బుపాడుచేసుకొని వేళకు యన్నముపెట్టి చదివించినను సార్థకమేమి?" యనుపల్కినపల్కులనువిని ద్విగుణీకృత కోపోద్దీపితుడైన కాశీరావు యుక్తాయుక్తములనక యేమేమో ప్రేలవొడగెను! ఆయూరి పెద్దమనుష్యులందుండినందున వారసహ్యపడునని భయపడి „యిల్లువిడచి వెళ్లిపొమ్ము" యను వాక్యాంబులు మాత్రము రామునిపై ప్రయోగించలేగాని తక్కిన పరుషవాక్యము లన్నిటిని నొక్కటివిడువక వల్లించివేసెను కాశీరావుయొక్క ముఖ్యమగు కోరిక 'తమ్ముని యిల్లువెడలగొట్టుటయే' అతడు జనులకై భయపడి ఆమాట జారవిడువకూడదని యెంతప్రయత్నించినను అది నిలువలేదు" యిక మీద నీవేసంపాదించుకొని వేరుగావండుకొని తిని చదువుకొనుము" అను భావగర్భితమగు వాక్యమొకటి నోటినుండి అప్రయత్నముగా జారిపడెను

మన రాముడు వయస్సునందు చిన్నవాడైయైనను, బుద్ధిబలమున వృద్ధుడే [illegible] జీవనసాధనమేమి యులేదని తెలిసికొని అట్లుచెప్పినచో తానుజీవనము గడుపుటకు యింకెక్కడికైన వెళ్ళిపోగలడని మనస్సునతో [illegible] అనాధుడుగనుక అతనికి [illegible] తెలిసినందువ దేశాంతరము వెళ్ళుటకు నిశ్చయించుకొనెను అనాథుడగు కేవలము పదునెనిమిదేండ్ల పిల్లవాడను దేశపరిచయము లేనివాడను ఎచ్చటికిపోయి యేమి చేయవలయును? అను [illegible] విచారమునపొందినవాడుగా [illegible] [illegible] కడు సమంజసమని తలచి యటనుండి మెల్లగాకదలి [illegible] [illegible] సంభాషించి [illegible] వెడలిపోయెను.

౩

ఉపాధ్యాయుడు రామునిగురించిచెప్పినవాక్యములను అచ్చటనుండిన ఆయూరిపెద్దమనుష్యులువిన్నందున, వారు— „రామునియందేమితప్పున్నది? వానిని వేలకొప్పించెదవు! ఇంకొక సంవత్సరముచదివిన గడతేరగలడు.యింతలో నష్టమేమగును!" అని కాశీరావును శాంతపఱచుచుండిరి.

దుష్టమానవులెంతటి కఠినాత్ములైనను, ప్రతివ్యక్తియంతయుకొయుక్త పరిజ్ఞానమునదిగలదుకదా! ఇదియుండుటచే కనేయెట్టివారుణకృత్యములొనర్చు వ్యక్తికొని యొకప్పుడుకాదునుఒకప్పుడైనను కాలేయు దుష్కార్యములకై పశ్చాత్తాపము నొందుటసంభవమగుచున్నది, ఎట్టిగజదొంగయైనను తత్కృత్యము పాపభూయిష్టమనితలచకపోడు. యుక్తాయుక్తపరిజ్ఞానముక్షణకాలమునం దత్యత్కృతములగు మార్పుల నేకేయా గావించును.

అచ్చటనున్నవారు చెప్పెడిపల్కులనువినుచుకాశీరావుహీనముఖుడై కూర్చొనియుండెను. అంతలో తపాలాబంట్రోతువచ్చి కాశీరావునమామూలుగావచ్చు గోలకొండపత్రికప్రతినొకదానినొసగివెళ్ళిపోయెను. కాశీరావుదానిని విప్పిచదువుటకుప్రారంభించెను ఆదొకపుటలో సంఘీభావము బలము"అనుమకుటముగల వ్యాసరాజము ముద్రితమైయుండెను. మనకాశీరావుకూడనొ. సంస్కారసంఘ సభ్యుడైనందున, వద్దానిఁనత్యాదరమున చదువదొడంగెను అందిట్లుండెను.

„దేశోన్నతికి ముఖ్యకారణము సంఘీభావబలము సంఘీభావబలమనగా నొకజాతివారి లేకనొక దేశమందుండెడిప్రజలెల్లరిసమ్మేళనము ఒకజాతివారు.లేక ఒకదేశస్థులు'ఐకమత్యముగల్గిప్రవర్తించినయెడల యెట్టిదుష్కరకార్యమైనను సుకరముగాసాధింపబడగలదు సంఘీభావబలమే సర్వసౌఖ్యములకూర్చునది శత్రువులెంతటిబలముగలవారైనను సంఘబలము, చేనిమిషమాత్రంబున పటాపంచలైపారిపోవుదురు,మూఢవిశ్వాసములను గాఢాంధకారబంధురఘోరారణ్యమునజడి మార్గముగానకతపించువారలకు దివ్యకాంతినిప్రసాదించి ఉత్కృష్టదశయందుండుపద్మాప్తునివంటిది సంఘీభావబలము.దుర్మార్గంబునకుత్రేభగర్వనిర్మూలనాసాధనంబగు సునిశితాంకుశము సంఘీభావబలము, కపటరాహిత్యమై అవ్యాజానురాగముగల్గి సంఘమునందలిప్రతిమానవుని కష్టనష్టములను తనవని భావించి వాటియందుపాల్గొని పరోపకారమొనరించునది సంఘము. యిట్టిసంఘమందలి ప్రతిసభ్యుడును సంఘ సభ్యులగుఇతరులనందఱనిత సహోదరులనితలచవలెను. మొట్టమొదటసంఘసభ్యుడు తనబంధువులనందరిని అనగా,కుటుంబమందలి అన్న,తమ్ముడు,అక్క, చెల్లెలు మొదలగువారినందరినిసమానముగప్రేమతో గాంచుటను నేర్చుకొనవలెను వారియెడ కపటత్వమే మాత్రము గలిగియుండకూడదు సామాన్యముగాతనబంధువులయందే ప్రేమలేనివాడు ఇక్కటుంబములకలయికచే నేర్పడిన సంఘమునందుండి అందలియితరులందరిని అన్నదమ్ములవలె చూడగలడా? తన్ప్రేయమేకోరుపడరానికష్టములబడి తన్నుపోషించినమాతాపితాగురువులను నమ్మనివ్యక్తి, సంఘము వారేయైనను సుఖ మెటుగనిపగలనునమ్మగలడా? చిన్ననదిని యీదజాలనివాడు, మహాసముద్రమునుయీదిదాటగలడా!" ఆవ్యాసమింకెంతయోయుండినను కాశీరావుపై చెప్పినదంతవరకుమాత్రమేచదివిమిన్నకుండెను

గాఢాంధకారమున చంద్రుడుదయించినట్లు, తద్వాక్యసపరవంబుచేతను, ఉపాధ్యాయుడును, పెద్దమనుష్యులు చెప్పినవాక్యములచేతను, పయోముఖ విషకుంభమగు వానికి, యుక్తాయుక్త పరిజ్ఞానముకల్గెను వివేకశూన్యుడై తానుతనతమ్మునిదూషించుచుండుటపత్ప్పనితలంచెను తత్క్షణమటనుండిలేచి రామునికైవెదకుచు వానిస్నేహితునియింటికి వెళ్ళెను. రామునిస్నేహితుడు కాశీరావును గాంచి „నేనుపలకన్నను మీతమ్ముడు [illegible] వెళ్ళిపోయెను. [illegible] చిరునామాను [illegible] రాముడిచ్చిపోయినయొక కాగితమునిచ్చెను ఆ మాటలువిని కాశీరావు భరింపరానిదుఃఖమునొంది —మఱునటిరైలులో బొంబాయియందలి రాముడిచ్చిన చిరునామాకు పదునైదురూపాయలనుపంపి తత్క్షణము వెళ్ళి రావలసినదని రామునికజాబువ్రాసెను

తరువాత నాల్గవరోజున [illegible] యుత్తరము నావద్దకువచ్చెను [illegible], రామునిపేరవచ్చిన యుక్తమని [illegible] వ్రాయబడియుండెను, దానిని చూచినతోడనేయేలనో కాశీరావు వర్ణనాతీతమగు దుఃఖాక్రాంతుడై విలపింపదొడగెను రాముని జాడ కనిపెట్టుటకు చేసిన ప్రయత్నములెన్నియోచేసెను కాని నిష్ఫలమయ్యెను. [illegible] నియింటికి రానేలేదు

జాబులు

ఖమ్మంమెట్టు ఆంధ్రమహాసభ

[illegible]

ఇట్లు
ఒక యాత్రికుడు.

జీడికంటి-మరమ్మతుచందా

[illegible]

ఇట్లు
బాటసారి.

ఆర్కాడులును నైజాం కవులును విజ్ఞప్తి

[illegible]

[illegible]

ఇట్లు
కొండూరి కృష్ణశాస్త్రి

తృతీయాంధ్ర మహాసభ స్త్రీవిద్య

[illegible]

[illegible]

* * * *

[illegible]

* * * *

[illegible]

ఇట్లు
[illegible] (శ్రీ)రాములు
హైదరాబాదు.

చచ్చినవాండ్ల శ్రాద్ధము ధర్మవిరుద్ధము

[illegible]

ననుకూలించినయెడల వారు సఫలమగునని ఋషులు చెప్పుచున్నారు. స్వధర్మమునుగుణములనుబట్టి ఆపని ఆత్మశాంతికై సర్వేశ్వరుని ప్రార్థించుచుందురు ఇదిచచ్చినవారికి శ్రాద్ధముగాక మరేమగును!

తల్లి, తండ్రి అన్న, చెల్లెలు మొదలగువారిసలు జీవాత్మలకులేవు. యెందుకనగా అవి అనాదికాలమునుండియు లేవు పుట్టునవి లేవని. యీవరుసలన్నియును దేహాత్మసంయోగముతో. బ్రతికియున్న తలిదండ్రులకే పితృశబ్దము చెల్లును గాన వారికే శ్రాద్ధము పెట్టవలయును" అని వ్రాసిరి. కనుకనే విచారదక్షులగు సనాతనధార్మికులు శరీరాత్మసంయోగముచే శరీరవిశిష్టుల మగుదుము. శరీరవిశిష్టులకు తలిదండ్రులకు సేవలుచేయుచున్నారు. శరీరసంబంధమువీడిపోయిన పిమ్మట పితృలోకాధిష్ఠానదేవతలద్వారా తమఆత్మశక్తి వినియోగపరచి సద్బ్రాహ్మణుల భోజనాదులనిడి పితృదేవతలకు శ్రాద్ధము పెట్టుచున్నారు ఇట్టివారలు శ్రాద్ధము పెట్టుటవల్ల పిరిపితరులకు మోక్షము కలుగునని పురాణములలో చెప్పబడియున్నది.

మనశాస్త్రములలో ఆత్మహత్యాగము మరియు కృతఘ్నయదోషము లెంచబడినవని వ్రాసినారు ఇదిసత్యమగుమాటయే. తలిదండ్రులు పుత్రులమకరుట మనుకర్మ చేసిరి, అట్టితలిదండ్రులపట్ల బ్రతికియున్నప్పుడు శుశ్రూషలును చచ్చినపిమ్మట శ్రాద్ధములు పెట్టకపోవుటవల్లనే కృతఘ్నయదోషము యేర్పడుచున్నది అఖండ బ్రహ్మచారులగువారికి మోక్షము లభించునని వేరుగ చెప్పనవసరములేదు. దీనికి భీష్ముడు నిదర్శనముకలదుగదా! ధర్మనిష్ఠులును, సదాచారులును, వేద సంపన్నులును తమకు సంతానములేని సమయంబున దత్తస్వీకారము చేసుకుని సద్గతిని పడయుచున్నారు గాన ఆత్మహత్యాపదోషము చెల్లనేరదు.

"శివపురాణములో బ్రహ్మదేవుడు తన యేడుగురు కొడుకులను పుట్టించిన పిమ్మట ఒకసుందరమగు కన్యను పుట్టించెను. ఆకన్యకనుచూచి బ్రహ్మదేవుడున్నూ మరి కొడుకులున్నూ చలమానసులైరి వారివీర్యము ప్రవహించెను. ఆవీర్యమునుంచి పితృలు పుట్టిరనిన్నీ, యింతేకాక విశ్వామిత్రుని కుమారుడు గార్గేయఋషి గోవును పితృలకొరకు చంపెననిన్నీ శివపురాణములో చెప్పబడినది" అని వ్రాసినారు. నేను శివపురాణమును చూచితిగాని నాను యీవిషయములు కనబడలేదు. గాన యీవిషయములు శివపురాణములో యేసంహిత, యే అధ్యాయము యేశ్లోకములలో వ్రాసిరో వాటిని తెలియచేయగలరు అట్లువారు తెలియజేయుటవల్ల వాటి పూర్వోత్తర సందర్భముల నాలోచించి వాటిలోనిన యథార్థము వెల్లడిచేయగలను. నీరు శ్రాద్ధములలో పౌరాణికులు పితరులకు మాంసమును పెట్టుచుందురని వ్రాసినారు. పౌరాణికులు శ్రాద్ధములో మాంసమును పెట్టువిషయమును గురించి పూర్వ యుగములలో యేయే సమయందు మాంసము తప్ప అన్నాది పదార్థములు లభించవో వారలు మాంసముచేతనైన శ్రాద్ధము పెట్టవలెనని చెప్పినారుగాని అన్నాదులు దొరకుసమయములందు పెట్టుమని చెప్పలేదు ఒకవేళ మాంసముచేతనే శ్రాద్ధములు పెట్టవలయునని ఉన్నయెడల యీనాటి మండలములోగల సనాతన ధార్మికులలో యెవ్వరునూ యేర్పాటు మాంసముతో శ్రాద్ధము పెట్టగూడదని స్మృతికర్తలు వేరోకరైనారు.

ఆర్యసమాజికులకు ఆమూల్య ప్రమాణంబగు ప్రసిద్ధముద్రితమగు సత్యార్థప్రకాశిక హిందీభాష దానియందు, మాంసాహార, శాకాహార పక్షవాదములను పరికించిన యెడల సహృదయులగు పాఠక మహాశయులకు మాంసాహారులెవ్వరో విదితము కాగలదు.

శ్రీ క్షీరపండరిపుర బ్రహ్మోత్సవము

శ్రీక్షీరపండరీక్షేత్రములో కార్తీకశుద్ధదశమి లాగాయతు పూర్ణిమవరకు యీ ఉత్సవములు యథాసిద్ధిగా జరుగును ఉత్సవ సందర్భమునందు నా॥ "శ్రీవిఠ్ఠల్", నామమును వారికి కీర్తించి దేవునికి సమర్పించిన యెడల అన్వారి ఆరోగ్యము కలుగును ఉత్సవసందర్భమున శ్రీ విఠ్ఠల్ గోడిమీద అఖండభజనలు అన్నదానము నామ్ముప్రకారము భాగవతులు జరుగుచుండును,

కార్యక్రమము,

దశమిశుక్రవారం ౧౧-౧౧-౪౨ లేదా ద్వాదశి గోటిపూజ పాయసం మరియు నక్షత్రం శ్రీవిఠ్ఠల్ గుడి. యేకాదశి శనివారం ౧౨-౧౧ లక్షమహోత్సవము జరుగును. ద్వాదశి ఆదివారం ౧౩-౧౧-౪౨ బ్రహ్మోత్సవ జరుగును. త్రయోదశి సోమవారం ౧౪-౧౧-౪౨ పారణ హరిభజనలు జరిగెను చతుర్దశి మంగళవారం ౧౫-౧౧-౪౨ అఖండ సహస్రదీపారాధనలు పౌర్ణమి బుధవారం ౧౬-౧౧-౪౨ మహోత్సవము జరుగును ఉత్సవము ఆఖరున అన్న సంతర్పణ గోపాలకాల మహోత్సవము జరుగును భక్తులు విచ్చేయ ప్రార్థన

జిల్లాల వార్తలు

తృతీయాంధ్ర మహాసభ

ఆహ్వానసంఘము, ఖమ్మము

ఇదివరకు ప్రకటింపబడినవి.	రు. ౧౨౬౩
కొణిజర్ల (రు. 33)	
మ. రా. విప్పర్ల సీతారామయ్యగారు	౨౦
,, చిట్టిన్ని అంతయ్యగారు	౫
,, శ్రీపాదుని రంగరావుగారు	౨
,, ,, సత్యనారాయణరావుగారు	౨
,, కొణతం రామయ్యగారు	౭
,, పెనుగొండ వీరయ్యగారు	౨
,, కవికిచర్ల గురవయ్యగారు	౧
,, రామచంద్రం సదరు ముద్రరము గారు	౧
వైరా ప్రాజెక్టు (రు ౨౯)	
,, ఎ యల్. శ్రీనివాస మొదల్యారుగారు.	౫
,, టి పి. కుమారస్వామిగారు	౫
,, కొందరు అభిమానులు	౧౩
,, కె. సా. వెంకట లక్ష్మయ్యగారు	౨
,, రాయల రత్తయ్యగారు	౨
,, మిట్టపల్లి జగ్గయ్యగారు	౨
రెచ్చివరము (రు. ౬)	
,, కొలిపాక లక్ష్మనరసింహరావుగారు	౫
,, వెంకటరామ నరసింహరావుగారు	౧
తాటిపుడి (రు. ౯)	
శ్రీమాన్ పణిహారం శేషాచార్యులుగారు	౧
మ. రా. కొలిపాక సుబ్బయ్యగారు	౧
మ. రా. తాతా సత్యనారాయణగారు (సీతారామపురం)	౫
,, మాధవరావుగారు, మెజరింగు ఇన్స్పెక్టరు, (మాతగల్లు)	౨
,, అవిరనేని నాగభూషణము చౌదరిగారు	౨
,, సంబరాజు సీతారామరావుగారు సోమవరము	౧
మొత్తము. రు. ౧౩౪౩	

పై గ్రామములకు శ్రీయుత కోటంరాజు లక్ష్మనరసింహరావుగారు పర్యటనజరిపి చేసిన ఫలితములు పైన చూపబడినవి. వీరికిని, ఉదారభావముతో నాగ్దానములొనర్చిన దాతలకును కృతజ్ఞులము.

ఇట్లు విన్నవించు విధేయులు
అ. జేడికంటి రామరావు.
ఆ. సంఘ అధ్యక్షుడు

షాహబాద చాకలివాండ్ల కష్టములు

[విలేఖరి]

చాకలివాండ్ల కష్టములవిచారింపుటకు మదద్గారుసాబ్ యింతకు రావంగున వాండ్లుమరల నగరమునకు వెళ్లినారు, అచ్చట నవాబ్ సాదత్ జంగ్ బహద్దరు సదరుల్ మొహాము సర్ఫఖాన్ గారివద్ద దరఖాస్తుయిచ్చుకొనగా వారు ఆదరఖాస్తును అవ్వలు తాలుకుదారునాటికి పంపుచు ౨౧ ఆజారునాడు యిట్లు వ్రాసినారట

"ఇది చాలా యాక్షేపణీయమైనపని తహస్సీలుదారుగారు యిప్పుడు నగరములోనే ఉన్నారు కనుక వారిదేక్షణమే శ్రీ ప్రభుహుకుము యివ్వవలసినదేమనగా, వీరితో పనితీసికొనుచున్నప్పుడు వాండ్లకు ప్రతిఫల మియ్యకపోవుటకూడదు సర్కారి హుకుముల ప్రకారము తప్పక అమలుజరుపవలసినదని తక్షణమే ఉద్యోగస్థులకు వ్రాయవలసినది"

దీనిపయిన అవ్వలు తాలుకుదారు మరల ఏమిహుకుము యిచ్చిరో తెలియుటలేదు, పాపము, తాలుకుదారుగారి దోషము నేటివారికివరకు రెండుసార్లు హుకుములు జారీచేసిరికాని వాటిఅమలు జరుగుటలేదు ఇదే. సదరుల్ మొహాము బహద్దరుగారి హుకుమయినది కనుక యిప్పుడైనా వేడిపుట్టగలదని తోచుచున్నది మ. ఘ. వ ప్రభువుగారిని ఈశ్వరుడు రక్షించుగాక! వీరు మొదటనే పేదసాదలందు దయుంచి, వెట్టిపని హెచ్చిమ్యానంగా చేయించవద్దని హుకుము యిచ్చినారు!

పన్ను వసూళ్ల తొందరలో ధరలు దగ్గుట

[ఒక విలేఖరి]

రామవరము; [మహార్యాపేట] ౧-౨-౪౪

రామవరమున కలరాయున్నట్లు ఇదివరకు తెల్పబడెనుగదా, ఇప్పుడు ఆకలరావలన ప్రాగవంపుటకై రొక్కము కావలయునని ఆందుకై గ్రామజనులనుండి ప్రతిమనిషికి రు ౦-౩-౦ చొప్పున వసూలు చేయుచున్నారు. ఇప్పుడు గాంధీముద్రల వద్ద చెప్పలేదు. కావున వడ్లగింజలు (వేలలో కొనబడుచున్నవి) కోమట్లకు "రు ౧కి ౧౫-౧౬ మానికెలు" వంతునయిచ్చి తమపన్నులు తీర్చుచున్నారు "ఎదపత్తిలోకి ఎల్లికి పీడుపాల్లు మూడుపాళ్ళ న్నట్లు" గింజలు చేతలోనే ఇదివరకు ఉండికితీసుకున్న వాటికై కొన్ని సంవత్సరముల నుంచి బకాయిపడియున్న, బాకీకొన్ని తాకుండికి తమవల్ల కొన్ని అప్పుకొలిచి రైతులేమితిందురు? కలరా (గత్తర) వచ్చి ఎంతకేమి రాడేవుడాయని అందరు ఆతుకుడులేనిదినములలో పన్ను చెల్లించుటకు పడుకష్టములు మనకేమి తెలియును? పన్ను అలస్యముగా ఇచ్చినవారికి దేహశుద్ధి జరుగుచున్నది. అంతట్లబాలు ఉపవసించుచున్నారు. వారందరిపైరు ౨౦ లు పన్ను ఎక్కడినుంచి తెచ్చెదరో పరమేశ్వరునికెయెరుక

జొన్న చేనులో స్త్రీహత్య

[ఒక విలేఖరి]

అర్మూరు —

అర్మూరు తాలూకాలో చేరిన పిప్పిరయము గ్రామప మీపమున నొక జొన్నచేనులో ఆశ్వయుజ బహుళ నవమి రోజున ఒక సాతెస్త్రీని యెవరో దుష్టుడు పట్టి ఆమె ధరించియుండిన పడిగెలు, కొంచులు, పూసాలు, వెండికడియాలు తీసికొని, ఆస్త్రీని గొడ్డలితో నరికివేసి పారిపోయెను. పోలీసు వారికి తెలియగనే వారు అచ్చటికివెళ్లి పంచనామచేసికొని పిప్పెరగ్రామములో బసచేసి హంతకునిగూర్చి వివరములను శోధించుచున్నారు ఇంతవరకు హంతకుడు పట్టుబడలేదు.

పెద్దగుండవెల్లి రైతుల మొఱ

ఒక విలేఖరి

తాలూకా సిద్దిపేట తేది. ౨౪-౧-౪౪.—

రైతుస్థితి

ఈయేడిక్కడ అర్ధ్ర కార్తి మొదలుకొని పునర్వసు కార్తివరకు వర్షమున్న. పునాసవిత్తనము చాల కష్టముతో వేయబడినది కొంత మొలకమొండే ఆశ్లేషకార్తి మొదలై దన అది నష్టమైనది పిమ్మట కొద్దిగా సిరి చెయ్యకుంటలకు వచ్చినది. పునాసఆయినచో నిరాశ ఇక ఆధిపైకు. ఇదేమింకు ఖమ్మ?నాగలిచాలు కొరిన ఆలుపన్ను తప్పదు. రైతుపట్టుకుర్మ మంకు రైతులందరుఅగలనీ పైరుసాగు చేయుమని నిశ్చింతతో గూర్చుండిరి.

నిరుటిసంవత్సరము తోగుటకొన్నట్లు ఆంచెల మొదగు గ్రామముల రైతులునున్నకే పడావవుంచిన తహస్సీలుమొర లుకొని నూల్పుజారివరకు దరఖాస్తులద్వారా మొఱపెట్టుకొనిరి ఫలితమున్యాయము. చివరకు గైరుము జరాయిన సంగతిరైతులవినియజాతవాసమువలంబించి వుసవాస్కతనుజరిపినాగకై న్నపుస్తెమపైలుతప్పతక్కినసుసామ్మగివిక్రయించిసర్కారి పన్నులు కట్టియున్నారు ఆటీస్తిపైకలుగకుండ రైతులనుబలవంతముచేయభూములను దున్నించిరి కష్టముజేయుట రైతుకంతుగా విఫలితము దైవమువంతు రైతులనకష్టములను సర్కారువారికి మనవిచేసుకొనరాదు. సర్కారువారురైతుకష్టములను విచారించి బోగొట్టుమని పునాసపంట అసలేపూజ్యము చొప్పున క్రయించినను పన్నులుకెళ్లవు పునాసవుచేసిన రైతుకష్టమును విచారించిపూర్తి పన్నులు మాఫీయిచ్చిన తప్పరైతుకష్టముగట్టెక్కదు. లేనిచో పన్నులతో తన్నులు తప్పవు. ౧౩౫౧ ఫసలీ ౧౩౫౩ వరకు.మ.వ. ప్రభువుగారు నాల్గవభాగము మాఫీయిచ్చికొంతసుస్థితిలో లగించిరి కాని యీసంవత్సరమే దిరేసు రైతు లెంతకనిమొఱపెట్టుకొనగల ఉద్యోగులెగాని చోమరక్కవు బ్బుగుబ్రుమని మోటారు వేసుకొనిరో డ్డుపైక్కనున్న జొన్నకొద్దిచేలను జూచిపంటలుమంచి పితియంచున్నవని, రిపోర్టిచ్చుచరియగునా? అదృష్టవశాత్తువరదే వొకండుచేలుమంగ

యున్నదేగాని, తక్కువబడినాదని చెప్పుటకు యేయాధారము లేదని తెలియుచున్నది. ప్రతిచేయుటకు తిరిగినాలచిన సూచనలు వచ్చుచున్నవి: ఈ సంవత్సరము సర్కారు పన్నులు సగము మాఫీయిచ్చుటయే గాక యిప్పటికి వచ్చినవి రైతులకు కొంత తేయుకొనగలరు. అట్లుగానిచో ఖాలవరకు రాజీనామాలివ్వబడును. అంతకువేరేగతియేమి? రైతులకు యడినిగాచిన కెన్నెలనూదిరిచేయక పన్నులభారము తగ్గించగలరు. ధాన్యములకు ధరలున్నప్పు డుద్యోగులకు జీతములు హెచ్చింపబడెను. ధరతగ్గినప్పుడుమాత్రము జీతము లను తగ్గించకపోయిరి.

పన్నుల భారము తగ్గించుట, బాకీదారులు డిక్రీలు పొందినిలువ నిడలేకుండ చేయకుండజాచుట, సర్కారియుద్యోగు లవలన కలుగుకష్టములు తొలగొట్టుట యత్యవసరముగా రైతులకు కావలసియున్నవి మహా ఘనత ప్రభుత్వముగారు రైతులమొరలా లకించి కష్టములను బాపగలరని నమ్ముచున్నాము. అన్నాయిపరి పాలువరి యొండపోవుచున్నది ఈసమయమున రైతులమొరవి నియుద్యోగులువచ్చి చూడరు. తమపరి గైరుమజరాలు జేసి యిలువారికిచ్చి యమ్మించుచుందురు. అంతస్థితివరకు రాకముందు రైతులయొక్క నిజమైన పరిస్థితులు విచారించి కష్టములు బాపగలరని భగవంతునిపై భారమునించుచున్నాము.

ఆబ్కారీ ఆదాయము

ఈవ్యవహారమంత కంతకభివృద్ధి చెందును, ధనాగారము నిండుచున్నదని సంతోషమే కాని రైతునకే మాత్రము లాభ కారియగుటలేదు పైయిచ్చున్నవాడు లేనివాడు కల్లు, సారా యుక్కొట్టు నింపుటయే వాడుకయగుచున్నది. మాగ్రామపు అబ్కారికేలము నిన్నటిసంవత్సరము (౭౩౦) రూపాయిల కయ్యెను. మరలయా సంవత్సరము ౧౦౩౦ రూపాయలకు ఆయినది. ఒక్కొక్కసంవత్సరమీ విధముగాయూపాయలతో కాగారము నిండుచున్నవి. అకమువో చెడదికల్లుకలన ప్రజలసైతి కస్థితి పాడగుచున్నది. ఇది యెంత వేగిరముగ తీసివేసినయంత మంచిది. రైతుబాగుపడిన దేశమున్నతస్థితికి వచ్చును. ఈ మత అబ్కారి మామూలను బందుచేసిన మంచిదని నాయూహ.

పెంటకుప్పలు

ఈగ్రామాధికారులకు యెన్నియోసారులు, గ్రామపు బజారులయందు పెంటలు, మురికికాలువ మొదలగువవితీసి వేయించగలందుకు మనవిచేయబడినది. కాని లాభములేదు.

తృతీయాంధ్రమహాసభ అహ్వానసంఘము ఖమ్మము

విజ్ఞప్తి

సూర్యాపేట, హుజూరునగరు తాలూకాలయందు మ.రా.రా.శ్రీ. అడికమళ్ల శేషగిరిరావుగారు యిల్లెందుతాలూకాయందు మ.రా.రా.శ్రీ. పరచా రామచంద్రరావుగారు చేయువిజన సంఘకార్యదర్శిగారు తృతీయాంధ్ర మహాసభకు ప్రతినిధులుగను, అహ్వానసంఘ సభ్యులుగను చేర్చుటకు అహ్వానసంఘమువారు ఎన్నుకొనియున్నారు. గనుక దయచేసి వారికి తమశక్తి కొలది ద్రవ్యమిచ్చి వారినుండి రసీదు పొంద ప్రార్థన. తామిచ్చిన చందాలవివరము గోలకొండపత్రికరాజమందు ప్రకటించబడుచుండును.

విధేయుడు

క. వెం కిషన్ రావు,

ఊ. వెంకటరామారావు, కార్యదర్శులు

స్థానిక వార్తలు

కుష్ఠురోగముల శరణాలయము

డిచ్పల్లిలోని యీవైద్యాలయమునకు ప్రతిసం॥ ఇచ్చు ద్రవ్యములో నెలకు వేయురూపాయలు హెచ్చింపబడినవి.

ఆర్యసమాజ మందిరము

,,స్వామిదయానందసరస్వతీదినము,, నాటిసభలో న వాబుఫఖరుయార్జంగు బహదరు గారును, బి. అరవమదు అయ్యంగారును హిందీలో పుపన్యసించిరి.

కర్నలు హార్డింగు

హిందూదేశగ్రామపునర్నిర్మాణసంఘముయొక్క సభాపదుడగు యీయన హైదరాబాదునకు వచ్చినాడు.

జనస్థాన విసేవ ముఖ్యము

హైదరునవాజ్ జంగుగారి హితము

జౌరంగాబాదుపస్మానియా కళాశాలోత్సవదినమున హైదరునవాజ్ జంగుగారు అధ్యక్షతక్రింద ౨౬ ౩౦ అక్టోబరు ౧౯౩౭ న జరుపబడెను. ఆసందర్భమున ప్రిన్సిపాలు వ్యాసమువారిచేచదువబడెను

,,నాకుజౌరంగాబాదునినచాల ప్రేమ. దానికి రెండు కారణములు కలవు ఒకటియీప్రదేశమంతయు ప్రాచీనశిల్పకళా గర్భమైయుండుట రెండవది జౌరంగాబాదుకళాశాలవిద్యనేర్పు పని మంచిగాకొనసాగించుచుండుట ఒకవైపు అపూర్వములైన పురాతనశిల్పములు మరొకవైపు విద్యాసంగ్రహణ చేయబట్టియే నేను ప్రతియుత్సవమునకు పాల్గొనియంతో సంతోషించుచుందును కొన్ని సంవత్సరములనుండి పరీక్షఫలితములు మెప్పించుచు హెడ్మాస్టర్ గారి పద్ధతులు పురుద్ధరించుట చూచినాకెంతో సంతోషము కలుగుచున్నది.

మీకళాశాలపిల్లలు ప్రతిసంవత్సరము అభివృద్ధిపొందుచు విద్యవర్ధిల్లించుటలో పేరువడసియుండుటచే మీరభినందనీయులు

మొన్న నేనొకచోటున జౌరంగాబాదువంటికళాశాలల వలననాకెంతో ఆశకలదంటి కాని యిదే కేంద్రస్థానముగానుండి మనయువకులు విద్యాభ్యాసముచేసి. వివిధవృత్తుల నవలంబించి విశ్వవిద్యాలయపు గౌరవము నిలబెట్టెదరు. మనయుద్దేశ్యమన్నలక్ష్యమొక్కటే. ప్రస్తుతపరిస్థితుల ప్రకారము యిప్పటివిద్యావిధానమునకు కొద్దిగ మార్పువచ్చినా, దీనిఅవరణమతివిశాలము అగును.

నేనింతకుపూర్వమే ఈవిషయమున మాటాడియుంటిని కాని ఇప్పుడింతమాత్రము చెప్పవలయును., ప్రస్తుతవిధానము ననుసరించి ప్రతియువకుడు తనకభిరుచిగల ఏదో ముఖ్యమైన వృత్తినవలంబించి పరిపూర్ణుడగుటకు ప్రయత్నించవలయును వీరినుండియే కొందరు పరిపూర్ణ ప్రవీణులుద్భవించగలరు. వారివలననే దేశము గర్వించుచుండును. మరియు వారు సంపాదనకొరకు యిల్లిల్లు తిరుగ నవసరముండదు. ఇది సామాన్యమైన మాటకాదు, మనము విద్యావిధానము యీరీతిగా మార్చుకొనినయెడల జయము తప్పక సిద్ధము. దీనిఫలము మనఆర్థిక సాంఘిక రాజకీయ లాభములు కలుగుటవలన కాకుండుట. ఈ కారణమువలన ప్రవేశకళాశాలలను నేను అందరు సాధారణముగా చూచుదృష్టితో చూడను. ఇవి కొద్దికాలములో పిల్లలఅభివృద్ధికి ఉపయోగించునవిగా ఉండవలెనని నాయాశయము. ఈకళాశాలలలో చదువు విద్యార్థులు కొద్దిదినములలోనే జీవితములయొక్క యితరవృత్తులలో ప్రవేశింపగలరు. వారు కష్టపడి యభ్యసించినవిద్యను అక్కడ ఉపయోగపరచుకొనగలరని ఆశ. కాని పిల్లలను మంచిమార్గములకు త్రిప్పుట బోధకుల కర్తవ్యము అట్లువారభ్యసించినవిద్య నుపయోగింపకున్న మనమభివృద్ధి పొందలేము. లేనిచో ఇంతకంటెమనకు వేరేగొప్పవిపత్తులేదు. కాబట్టి బోధకులందరితో నాప్రార్థన ఏమన, యీగొప్పవిధిని దృష్టియందుంచుకొనగలరు మీరు యుద్యోగులమని కాదు భావిసంతతి దేశాభివృద్ధి మీయభిమాన ప్రయత్నములపై నాధారపడియున్నదని గ్రహించవలెను జాత్యభివృద్ధి మానవకర్తవ్యము. విద్యార్థులయొక్కయు పుపాధ్యాయులయొక్కయు సన్నిధిలో సేవకమనవి చేయదలచియున్నాను. ఆదేమన మనరాజ్యము యితరదేశములనుండి భిన్నమైనది, ఇప్పటిసాంఘిక నూతనప్రపంచమునంతను ఒక్కటిగ చేయయత్నించిరి కాని అన్నిజాతుల దేశముల పరిస్థితులు ప్రత్యేకమైయున్నవి. మనరాష్ట్రములో కొన్ని ముఖ్యవిషయములున్నవి. వాటిని సంరక్షించుట విలువులమనకర్తవ్యము. ఎందుకనగా మనవాగరికత వీటిపైననే అధారపడియున్నది, ఇవి పురాతనమైనఆచారము. వందలసంవత్సరములనుండి వచ్చుచున్నవి. యీకారణమువల్లనే యీదేశము యితరదేశములను అనుకరించదలచుదున్నవి. ఇవన్నియు వంశపరంపరముగా మనకొచ్చినవి వీటిలోముఖ్యముగా పేర్కొనదలచినదేమన యీరాజ్యములో ప్రతిమతము, జాతి ప్రజలుకూడియుందురు. మత, జాతిదేశములపేరుబెట్టికొనిన అసత్యవిచ్ఛేదములు జేర్పరచుటకు చాలకోశనయుదు. ఇది మన పూర్వాచార విరుద్ధమేగాక గౌరవమానములకు భంగకరము బోధకుల విధి యేమన వారుతమయాచరణములచే విద్యార్థుల హృదయఫలకములలో సుబుద్ధుల నాటునట్లు చేయవలయును.

దీనివల్లఆసఫియారాజుల ప్రభుత్వమునిలుపవలెనని నగ వీరుయెప్పుడు కొనివిశిష్టజాతులనువిడిచి మనదేశదృష్టితో మాడరు. ఎల్లప్పటికివారుఒకదృష్టితోఅందరినిచూచుచుండిరి. కెంట నదేమన, దేశము సంఘము రేక

జాతులను తనబలము. ప్రతిమనుష్యునిఅధికారత, ఏజాతైతే బలహీనమో,తజాతిసర్వవ్యక్తియుబలహీనుడే, అని గుర్తించవలెను

మీరు కేవలజాతి దేశము బాగుకొరకు ప్రయత్నించుటలో అందరియందరిబాగు, వ్యక్తుల అభివృద్ధి అధికారము లెక్కకాదు. ఎవడుజాతిసంఘాభివృద్ధికొరకు ప్రయత్నించునో,అతనికలన అతడేకాక సంఘములో అందరుఅభివృద్ధిపొందెదరు ప్రతిమనుష్యుని అభివృద్ధిపై జాత్యభివృద్ధి ఆధారపడియుండును. అట్టి వారేసంఘమందుందురో ఆసంఘమే ప్రపంచములో సజీవములుగానుండగలదు ఏజాతులయొక్కవ్యక్తులకు త్యాగబుద్ధియుండునో, ఆజాతియొక్క జీవమే అందరివిసజీవులుగానుంచును. జాతీయబలము అందరిని సబలులుగా చేయును. ఇందుచే మనయందరివిధి దేశాభివృద్ధికొరకుయత్నించుట ఏలయనన దీనిలోనే మనఅందరివిజయాభివృద్ధి దృఢపడును. కళాశాలావిద్యార్థులారా! యిప్పుడుమీరువిద్యార్థులైనను రేపుమీరు దేశముయొక్క యోగక్షేమముల కుత్తరవాదులు కాగలరు. మీపైనసేకరించి ప్రయత్నములేగాక యితరవిధములైనకొన్ని బాధ్యతలుండగలవు. వీనిలో అన్నిటికంటె ముఖ్యమైనది జన్మదేశసేవ. నేనుమీ, శ్రేయోభిలాషినైనమిమ్ముల ప్రపంచములో కృతార్థులైవిజయవంతులు చూడగోరెదను నాకుమీదేశసులమందరఆత్మగౌరవము, సత్యము అధిపత్యము, శ్రమ మరియు పట్టుదలలకు మంచి నిదర్శనము చూపించెదరని విశ్వాసము విశ్వమత్యబీజములు నాటుదురనియు, పరస్పరవైరము మూఢత్వమునిర్మూలముచేతురనియు విశ్వసించెదను. ఇప్పుడుమీరు ఏవిధముగా కళాశాలలో హిందూమహమ్మదీయ పార్సీ క్రైస్తవులు కలిసిమెలసి ప్రేమతో చరించుచున్నారో అదేవిధముగ మీరు జీవితముయొక్క రెండవఅంతరమున ప్రవేశించినప్పుడుకూడా అదేమాదిరి విశ్వాసప్రేమల చాటుదురుగాక! ఏమతస్థుడైనను మనప్రభువుగారి ప్రజలైతేను మనసోదరస్వభావముతో చూడవలెను. దేశసేవకొరకు ఏకోద్దేశ్యులై ఏకమనస్కులై పనిచేయవలెను దేశముయొక్క ఆశలు కోరికలు మీపైనయాధారపడియున్నవి. వానినిముగించుట మీచేతులలోనున్నది. హైదరాబాదు అభివృద్ధి అన్యోన్యైక్యత ప్రయత్నముల లోనున్నది మరియీప్రయత్నము మన్నించుటము చాలాభాగముండును. ౨౦ సంవత్సరములక్రిందటనున్న ఈ హైదరా బాదు సంస్థలో మహా ఘనత ప్రభువుగారిపరిపాలనలో ఎంతయో అభివృద్ధి పొందినవి అందరెరిగినవిషయమే. భగవంతుడుమనకునతరిసించిన మనప్రభువుగారిని చిరాయువులు చేయుగాక. మరియు వారి పాలనక్రింద మనహైదరాబాదురాష్ట్రము యింతకన్న ఎక్కువగా మహోన్నతముగాంచుగాక యని మనఃపూర్వకముగా ప్రార్థించుచున్నాము.

జగ్గయ్యపేట జౌట్ ఏజన్సీ పునఃప్రారంభము

౧౫ నవంబరు ౧౯౩౭ తారీఖునుండు, అదిమొదలుకొని నిజాంరైల్వేలోనుండు జగ్గయ్యపేట జౌట్ ఏజన్సీవద్ద లోకల్ పాసింజరు లోకలుగాను త్రూగాను టిక్కెట్లుయిచ్చుట మరల ప్రారంభమగును

విద్యావిషయిక ప్రదర్శనము

నిజాంరాష్ట్రపు ఉపాధ్యాయులయొక్క రావ వార్షిక సమావేశసందర్భమున నీప్రదర్శనము ౪ దినాలు పాయంత్రము ౫గంటలకు జరుపబడినది దీనిప్రారంభోత్సవము ఉస్మానియావిశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులగు మేకిన్జ్ గారు జరిపిరి. ప్రదర్శనాస్థలము మెథడిస్టు బాలురపాఠశాల. అధికారులు చాల మందివచ్చియుండిరి. ప్రదర్శింపబడిన వస్తువులలో ముఖ్యములైనవి. పిల్లలచిత్రలేఖనము భూగోళ, చారిత్రక, దేశపటములు, కిండరుగార్టను సంబంధమగు చేతపనులు, మొదలైనవి మంచిపనులు. ఎవరివి ప్రశంసింపబడునో వారికిబహుమానము ఇయ్యబడును

స్వాతంత్ర్య ప్రకటనదినము

మనప్రభువుగారిపెద్దలు ఈరాష్ట్రమున తమస్వాతంత్ర్యము ప్రకటించినదినమగు గతబుధవారమునాడు నగరములో మసీదులలో ప్రభువుగారికిని వారసంతతికిని ఆయురారోగ్యములకై ప్రార్థనలు జరుపబడినవి.

గా. రెసిడెంటుగారి రాక

సెలవుమీదనుండిన వీరు౨దినాటి సాయంత్రము సీమనుండివచ్చి బేగంపేట స్టేషనులో దిగిరి. ప్రధాన మంత్రిగారు మున్నగు గొప్పవారుస్టేషనులోవారినెదురుకొని సన్మానించిరి

సర్. హైదరీగారి రాక, పోక

కాలేజిజనోత్సవమును జరుపుటకై అప్పరంగాబాదునకు యుండిన వీరుతిరిగివచ్చిరి. మరలబొంబాయికి వెళ్లిరి.

నిజాంరాష్ట్రాంధ్ర మహాసభ

చిత్తు నియమావళి

(Constitution)

[దేవరకొండలో సమావేశమైన ద్వితీయాంధ్రమహాసభ వారు అంగీకరించిన తీర్మానము ఈ క్రిందివిధముగా నున్నది:—

„ఆంధ్రమహాసభకొక విధానము (Constitution)”
„నసిద్ధపరచి, తృతీయాంధ్ర మహాసభలో నంగీ”
„కారము పొందుట అవసరమనితలచుచు ఈ”
„విషయమున నొక యుపసంఘము నేర్పరచుటకు”
„ఈమహాసభవారు కేంద్రసంఘమును కోరుచున్నారు”

ఈ తీర్మానము ననుసరించి కేంద్రసంఘము యొక్క ఉపసంఘ సభాసదులకు చేము చిత్తు నియమావళి [Constitution] నసిద్ధపరచి, నిజాం రాష్ట్రాంధ్ర సోదర సోదరీమణుల యభిప్రాయమునకై గతసంచికలో ప్రకటించితిమి. ౧౯౩౮వ ఫసలి డైనెల ౨౫ తారీఖువరకు రేఖలవలనగాని, పత్రికాముఖమునగాని తెలుపడు ప్రజాభిప్రాయములను సంగ్రహించుకొనినమీదట దానిననుసరించి ఉపసంఘమువారు దీని సవరించి కేంద్రసంఘమునకు పంపి, దీనికి తుదిరూపము (అవసరమగుచో) కల్పించి, తృతీయాంధ్ర మహాసభయందు, విషయనిర్ణాయక సభ (Subjects Committee)ద్వారా, ప్రవేశపెట్టదలచి యున్నాము.

కనుక దేశీయులు ఈచిత్తు నియమములను వ్యక్తులుగను, సంఘరూపముగను, చక్కగా నాలోచించి, దేశకాలపాత్రములదృష్టియందుంచి తమతమయభిప్రాయములపంపప్రార్థన.

ఉపసంఘ సభాసదులు

౧. బూర్గుల రామకృష్ణరావు, బి ఏ. ఎల్ ఎల్ బి. అధ్యక్షుడు,
౨. సురవరము ప్రతాపరెడ్డి బి. ఏ; బి. ఎల్, } కార్యదర్శులు.
౩. మాడపాటి హనుమంతరావు }
౪. కొండా వెంకటరంగారెడ్డి కోశాధ్యక్షుడు.
౫. వి. శ్రీనివాసరెడ్డి ప్రత్యేకసభాసదుడు

మ. ఘ. వ. ప్రభువుగారి అనుగ్రహము

నవాబ్ అలీనవాజ్ జంగు బహద్దరుగారి కుమారునివివాహసందర్భమున శ్రీప్రభువుగారు యువరాజసహితులై కొడుకుకోడళ్లను దంపతుల నాశీర్వదించిరి.

ప్రొఫెసరు డెంటుగారికి విందు

కళాశాల తాత్కాలికము గాపనిచేయుచుండిన గౌ. డెంటుగారికిని వారిపత్నిగారికిని కంటోన్మెంటుతోట (సికింద్రాబాదు)లో విందుజరిగినది. గొప్పవారుచాలమందివచ్చి విందులో పాల్గొనిరి.

దీపావళీ యుత్సవము

నగరమున నీయుత్సవము చాలఘనముగా జరిగినది. రఘునాథమల్లుబ్యాంకరుగారి యింటజరిగినవి అద్వితీయములు. ప్రధానమంత్రిగారును ఆ సే యుత్సవమునకు వచ్చి దీపోత్సవముల తిలకించిరి.

ఉపాధ్యాయుల సభ

మన రాష్ట్రోపాధ్యాయులసభ ౫వ తారీఖు ఆదివారము మధ్యాహ్నము ౪ గంటలకు సిటీకాలేజిలో జరిగినది. అధ్యక్షులుగ మేకర్స్ గారుండిరి. వివిధమతములగు ఉపాధ్యాయులువచ్చిరి. ప్రార్థనతో సభ ప్రారంభమైనది. అహ్మద్ సయీద్ ఖాన్ గారొక ఉపన్యాసము చదివిరి. గత వత్సరపు రిపోర్టు చదివిరి. అధ్యక్షులు ఖుసీలాలంకృతులయ్యెను. విద్యార్థుల ఆరోగ్యపరీక్షను గూర్చి యావశ్యకతను గురించి వైద్యశాఖాధ్యక్షులు ఉపన్యసించిరి. తరువాత సిటీకాలేజి ప్రిన్సిపాల్ గారు „మాధ్యమిక విద్యలో నున్న సమస్యలు”ను గూర్చి ఉపన్యసించిరి. మెహదీసు హసూలు ప్రధానోపాధ్యాయులగు శ్రీయుత సుందరము గారు బెట్లు ప్రాస్పెక్టసు బాలికలయారోగ్యమును కూడ పరీక్షించవలెనని యుపన్యసించిరి. సాయంత్రము ౭ గంటలకు సభ ముగిసినది. వివిధ విషయములను గూర్చి వేదికపై చర్చలు జరిగినవి.

రాయచూరులో క్షామము

రాయచూరు జిల్లాయందు సంపూర్ణముగా క్షామలక్షణములు గోచరించుచున్నవి. రైతులు తమవిపత్తులను అంతో ఇంతో తెల్పుకొనుచున్నారు. రైతుల యొక్క యవస్థను బళ్లారిజిల్లా కలెక్టరుగారి నివేదిక తెలుపుచున్నది. మదరాసు ప్రభుత్వమువారికి ఆయన పంటలనాశనమును తెలుపుతూ బళ్లారి జిల్లాలోని తాలూకాలలో క్షామము తెలుపుచున్నది. బళ్లారిజిల్లాకంటె యున్న నిజాంరాష్ట్రమునందలి ప్రదేశముల గురించి కూడ తెలుపుచున్నది. ఆపరిస్థితులను ప్రజాసహాయ కరముగు కార్యములచే చక్కదిద్దువలసినదని తెలుపుచున్నాము.

రాయచూరులోని తాలూకాలలోనిప్పటివరకు తనిఖీ యింకను తెలియదు. లింగసూగూరు తాలూకా పంటనష్టము ఎక్కువగా నున్నట్లు వార్తలవలన తెలియుచున్నది. కాని స్థానిక రైతులు ప్రభుత్వమువారి సహాయమునకై యెదురుచూచుచున్నారు. బళ్లారిలో స్థానిక సాహుకారులు గత మాసమునుండి దారిద్ర్యపీడితులకు ఆహారము పంచుచున్నారు. ఇట్టి ప్రతిదినమును చేయుచుండినచో మంచిదగును.

రైతులనష్టమువలన దేశమంతయు హానికలుగును. వ్యవసాయ కార్యము లింకను ఆలస్యమైనచో ప్రజల కష్టములు హెచ్చగుచున్నవి. ఈకారణముచే రాయచూరుజిల్లాలో రైతులు బాధపడుచున్నారు. ఇప్పుడు క్షామచిహ్నములు గోచరమగుచున్న ప్రదేశములలో తక్షణమే ప్రజాసహాయకరములగు కార్యముల నారంభించవలసిన యావశ్యకత గలదు. వృద్ధులును, శక్తిహీనులును అగువారికి ఆహారము నొసంగుట యేగాక ప్రజాసామాన్యమునకు పనులు కల్పించవలసిన యావశ్యకత యున్నది. ఇంతియేగాక కృషికుల కిప్పుడు విత్తనములను చేయుట ముఖ్యమై యున్నది. ఇదివరకె రైతులు నష్టపడియున్నారు. వ్యాపారస్తంభన కారణముననుదొరకబడిన పన్నుల మాఫీ కొరకు సర్వసామాన్యముగా కోరుచున్నారు. మాఫీలు దొరకవలసియున్నది. ముందువ్యవసాయకార్యములు నడుపుటకు ప్రభుత్వమువారి సహాయము దొరకవలసియున్నది.

ఉన్నతాధికారులు తక్షణమే యుచిత విధానములవలన స్థానికాధికారులు ప్రస్తుతస్థితిగతులను తెలుసుకొందురని మావిశ్వాసము. ఉన్నతాధికారులు మాయీసూచనలను దయాభావముతో విచారించెదరని ఆశించుచున్నాము.

రయ్యత్

హా. అజమానుల్లా నేనుగారు

వీరు తమకుమార్తె వివాహసందర్భమున రాజా ప్రతాపగిరిగారి తోటలో ౫వ తారీఖు విందు చేసిరి. మాణిక్యప్రభు గారు హోం సెక్రటరీ గారు నాయకులు.

తృతీయాంధ్ర మహాసభ

ఖమ్మంములోని కొందరు న్యాయవాదులు ఈ మహాసభలో కొన్ని సాంఘిక తీర్మానములను పెట్టదలచుకొన్నట్లు తెలియుచున్నది.

మహాసభజరుగుటకై ఆహ్వానసంఘమువారు గట్టి ప్రయత్నములు జరుపుచున్నారు.

హైదరాబాదు వ్యాయామ క్రీడలు

ఇదివరకే వార్షికోత్సవము జయప్రదముగా జరిగినవి. ౫వ తారీఖు పోలోక్రికెటుపోటీలు జరిగినవి.

ఉద్యోగము పొడిగించుట

నిజాం రైల్వే ఆడిటరుగారగు శ్రీనివాసరావుగారి ఉద్యోగకాలమున నాలుగుమాసములు పొడిగింపబడినవి.

ప్లేగు

౨వ తారీఖు ౮వ తారీఖువరకు ప్లేగు ఈ క్రిందివిధముగా వ్యాధివ్యాపించినది.

సాదినగరము ౧
హిమాయతుల్లనగరు ౨
మొత్తము ౩

౧౨ మంది వైద్యశాలలో నున్నారు. ౧౫౪౫ మంది ప్లేగుటీకాలు తీయబడెను.

పత్రికా స్వీకారము

మాతృభారతి

అక్టోబరు ౧౯ వ సంచిక

మాదిరికి ఈసంచిక మాకు అందినది. ఈసంచిక సర్వాలంకారముల నలంకరించియున్నది. పూర్వసంచికలోని పట్టుదల స్థిరముగనున్నది. „శంకరాభరణరాగము” తమాషగనున్నది. అంబోదరశాస్త్రిగారి అంతఃపుర ఉపన్యాసము మంచిప్రబోధము చేయుచున్నది. వార్తలు, రంగవల్లీశృంగారము, పాకపద్ధతులు తమాషాలు, చిత్రపత్రికలు సంచిక నలంకరించియున్నవి. విద్యార్థినులు తమబుద్ధిని సానబెట్టుకొని వృద్ధిపొందగల్గుటకు మాతృభారతి మంచి ప్రేరేపణ నిచ్చుచున్నది

కోరుట్ల సంస్కృత పాఠశాల

ఈ పాఠశాల కరీంనగరము జిల్లాలోచేరిన జగిత్యాల తాలూకాయందలి కోరుట్లలో ౧గారు కొత్తరసులగు శ్రీమాన్ విద్వాన్ శేషాచలపతి శృంగాచార్యులు గారు మొదలుపెట్టి సంవత్సరము క్రితము ౧౦ నాడు ౫ విద్యార్థులతో ఆరంభముచేసి దాదాపు ౬ సంవత్సరముల క్రితము „వేదాంతద్వయవర్థన”నామముచే సంస్కృత పాఠశాలను స్థాపించి విద్యార్థులకు భోజన వసతికూడా కల్పించిరి. తరువాత ఈ పాఠశాలను నడుపుచున్నవారికి నివేదికవలన తెలియుచున్నది. ఇదివరకు ౩ నివేదికలు మాకు పంపబడెను.

కళాశాల భవనములు కట్టుటకొరకు చాలినంత ధనము లేక ఎవరు దానమే గాక ఋణముకూడా ఇచ్చువారు లేక పాఠశాల కట్టక నిల్చిరి. మరియు భిక్షాటన ఇంక ఎంతకాలము ధారపోసినను కార్యము కట్టకపోదని ౬ నివేదికలో ప్రకటించినారు. నెలకు ౭౦౦ రూ. వ్యయమున్నదనియు ౧౨౦ రూ. శాశ్వత ఆదాయములేదని ఆచార్యులవారు తెలిపినారు. చాతుర్వర్ణములవారికి సంస్కృత విద్య బోధించుట ప్రశంసార్హము. ఆచార్యులవారి ఈ ద్రవ్యముకు శ్రీమంతులు విద్యావంతులు తోడ్పడవలెను.

నిజాం గజటు

నిజాంగజటుపత్రిక సాలీనసంచిక రూ౧. ఎన్నికలను విక్రయించుటకు అంగీకరింపబడినది.

ఉపకార వేతనము

అహ్మదాబాదు మహమ్మదు సా॥ విద్యార్థి పశువైద్యశాఖయందు ఆగ్రకళాశాలలో ఇంకొక సంవత్సరము ఉపకారవేతన మిచ్చుటకు అంగీకరింపబడినది

శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయము

హైదరాబాదు దక్కన్.

పైనిలయపు వార్షికోత్సవము, ఎన్నికలు ౩౦వ-వంబరు ౧౯౩౮ సోమవారము జరుపుటకు నిశ్చయింపబడినది

ఇ. నేతాజి రామారావు
గౌ॥ కార్యదర్శి.

హైదరాబాదు పురపాలక సంఘపు ఎన్నికలు

హోల్డా గెల్చినవారును, ప్రభుత్వ నియుక్తులును.

౧ [అలీఫ్] మౌల్వీ అబ్దుల్ హమీద్ అలీ సాః హైకోర్టు వకీలు.
౨ [బే] మౌల్వీ అబ్దుల్ వహాబ్ సాః హైకోర్టు వకీలు.
౩ [తే] వామనరావు జాగీర్దారుగారు
౪ [దాల్] కృష్ణస్వామి ముదిరాజుగారు
౫ [హే] శ్రీపతిరావు హైకోర్టు వకీలు
౬ [వౌ] మిర్జా అబ్దుల్లా వకీలు బారిష్టరు
అందరూ ౭ [అవ్వల్] మౌల్వీ హసీముద్దీన్ అలీసాః మౌల్వీ ఫాజిల్ మునిషి ఫాజిల్
" ౮ [దువ్వం] మౌల్వీ మజహరు అలీసాః హైకోర్టు వకీలు
" ౯ [సువ్వం] మౌల్వీ అహమదు మొహియుద్దీన్ గారు రహబర్ పత్రిక సంపాదకులు
" ౧౦ [చహారం] మౌల్వీ హాజి అబ్దుల్ ఖాదర్ గారు
సేరూళ్ ౧౧ [అవ్వల్] నవాబు బహదూర్ జంగ్ గారు
" ౧౨ [దువ్వం] గండేరావు హర్యాల్కరు బి. యే. యల్ యల్ బి హైకోర్టు వకీలు
" ౧౩ [సువ్వం] బి. రామకృష్ణారావు బి. యే. యల్ యల్ బి హైకోర్టు వకీలు

దొరతనమువారిచే నిర్ణీత సభ్యులు

దొరతనము వారు [౧౩] సభ్యులను నిర్ణయించియున్నారు. ముందులో నెగ్గని హిందువులు నెగ్గని ముసల్మానులు ౧ పారసీయుడు గలరు.

(౧) రాజా బహద్దూరు గిరిరావు బోర్డు మేనేజరు.
(౨) శ్రీనివాసరావు దక్షిణమూర్తి గారు
(౩) శ్రీనివాసరావు జ్యోతిష్కర్ జాగీర్దారు
(౪) రాజలక్ష్మీనివాసుగారు
(౫) డాక్టరు గోరక్ శంకరుగారు
(౬) నవాబు రహమతుయార్ జంగు కొత్వాలు బల్దా
(౭) మౌల్వీ గులాము మహమ్మదు సాః పరిషత్ సంయుక్త కార్యదర్శిగారు
(౮) మౌల్వీ అబ్దుల్ సాః అవ్వల్ తాలూకుదారుగారు.
(౯) మౌల్వీ సుబహాన్ అలీఖాను సాః మాలాసాహెబు
(౧౦) మౌల్వీ యూసుఫ్ అలీసాః నాయబ్ మోతమదు తాలీమాతు
(౧౧) పారసీలపక్షమున మిస్టర్ వికాజీ గారు
(౧౨) క్రైస్తవులపక్షమున మిస్టర్ బి. రాజు గారు
(౧౩) అస్పృశ్యుల పక్షమున అరిగె రామస్వామిగారు.

పాయెగా పరిశ్రమ జాగీరుపక్షపు ఎన్నిక సభ్యులు

పాయెగాల పక్షమున యీ ప్రత్యేక జాగీరుల పక్షమున దిగువ తెలుపబడిన సభ్యులెన్నుకొనబడిరి.

[౧] పేష్కారు స్టేటు పక్షమున గండేరావు మోతెమదు గారు

[౨] నవాబు బహద్దూరు యార్ జంగు స్టేటు పక్షమున మౌల్వీ హాది అలీసాః గారు

[౩] పాయెగాల పక్షమున

[౪] మిస్టరు బాబురావు పాషాగారు

[౫] మౌల్వీ అబ్దుల్ అజీజ్ సాః గారు

[౬] నవాబు జంగు బహద్దూరు గారు

వర్తకుల అభ్యర్థి

వర్తకుల పక్షమున మిస్టరు ... గారినెన్నుకొనవలెనని తెలియుచున్నది

పట్టభద్రుల పక్షమున ఎన్నిక సభ్యులు

పట్టభద్రుల పక్షమున ఎన్నుకొనబడినవారి పేర్లు తెలియుచున్నవి

[౧] నవాబు ... యార్ జంగు బహద్దూరు మాస్టరు ... పట్టభద్రుల సంఘాధ్యక్షులు

[౨] శ్రీ ... సాహెబు వైద్య యం. బి. యల్ యల్ బి. హైకోర్టు వకీలు.

తోటలోని విందులు

గౌ॥ రెసిడెంటుగారి యాజమాన్యమున

గౌరవనీయులగు రెసిడెంటు గారి సోదరి ... మిస్ ... గారి యాజమాన్యమున హైదరాబాదు సాంఘిక సేవా సంఘము వారి స్త్రీల వసతిగృహము కొరకును, ... తోటవిందులు ఏర్పాటు చేయబడెను. ... గారి ఆహ్వానముపై జరిగెను. చాలమంది గొప్పవారు వచ్చిరి. యువరాజు గారును, యువరాజ్ఞి గారును విచ్చేసినవారిలో గలరు. రెసిడెంటు గారు ... ఆరింటికి ... బదులుగా వచ్చిరి. ... హైదరాబాదు సంఘము పక్షమున ... ముఖ్యులను ... రెసిడెంటు ... వస్తువుల ప్రారంభోత్సవము జరిపిరి. ... గారి సంగతి చాల చక్కగా నుండెను.

రెసిడెంటు గారు స్త్రీల వసతిగృహము యొక్క అవసరమును గూర్చి చెప్పిన మాటలలో కొన్ని ముఖ్యాంశములు ఈ క్రిందివి.

ఈ హాస్టలు ... భోజనము చేయుటకు అనుకూలము గనుండును. ... వరకు దరిద్రులైన స్త్రీలు ... వరకు ... నెలకు ౧—౮—౦ వరకు ... బసచేయుచున్నారు. ఇది ప్రారంభదశ ... దేండ్లుగ ... అనుభవముబట్టి ... వృద్ధిచేయవలసి యున్నది ... అభివృద్ధి చేయబడును. మ. ఘ. వ. ప్రభువుగారు ... సంవత్సరమునకు ... రూ ౨౦౦౦ ఇచ్చినారు.

ఈ హాస్టలు యొక్క భావ్యాభివృద్ధికై ద్రవ్యము వసూలుచేసి ప్రస్తుత ప్రదర్శన యేర్పాటు చేయబడినది.

... కృతజ్ఞతా వందనములతో ఉపన్యాసము ముగింపబడెను.

పట్టభద్రుల సభ

అధ్యక్షోపన్యాసము

పట్టభద్రుల సభాధ్యక్షులగు నవాబు అక్బరు అలీఖాన్ సాః బారిస్టరు తమ యుపన్యాసము ప్రారంభించుట పట్టభద్రులుగా నెన్నుకొనినందులకు కృతజ్ఞత వచ్చించిరి. పట్టభద్ర సంఘము ... హైదరాబాదు ... ఉస్మానియా విశ్వవిద్యాలయమునకు ... విశ్వవిద్యాలయ పట్టభద్రుల యొక్క ప్రత్యేకత ... కేంద్రసంస్థ స్థాపించుట ముఖ్యవిధి ... ౧౯౩౪ లో ... సంఘము యొక్క ముఖ్యోద్దేశ్యము రాష్ట్రము యొక్క విద్య ... అభివృద్ధి ... తెలిపిరి. సర్వవిద్యా ... పట్టభద్రులు ... సముద్రము ... ప్రయాణము చేయువారికి ... తెలిపిరి.

పట్టభద్రుని యొక్క ... గౌరవనీయులగు ... విద్య ... వారికి సత్యాన్వేషణ భావమును, విచక్షణతను ... విశ్వవిద్యాలయ విద్యయొక్క ముఖ్యోద్దేశ్యము, మానవమాత్రులందరు పరస్పర సోదర సంబంధము ... తెలిసికొనుట పట్టభద్రుని విధి ... ఏ దేశము ... ఏ ప్రత్యేక వ్యక్తులకే కాని ... ప్రపంచమందలి సర్వమానవ ... ఉపయోగపడవలయునని ... ఇదియే ముఖ్యోద్దేశ్యము ... విశ్వవిద్యాలయము ... సర్వసామాన్యము ... ప్రాచ్య ప్రతీచ్య సమాజములందు ... పరస్పరము ... అభివృద్ధి గాంచినది ... విశ్వవిద్యాలయ ... ప్రపంచము ... సంఘమును, సమస్త మానవ ...

రత్నములుగా నగునని" ... కాంచిన స్వప్నము ... పట్టభద్రులు ... తెలియచేసిరి

విశాలహృదయులగు అధ్యక్షులు ... ఉపన్యాసమును ... ప్రాముఖ్యతను ... వివరించిరి —

"ప్రపంచము నందలియున్న నాగరిక జాతులను ... విద్యావిధాన ... భాగముగలిగి యున్నవి ... సంపూర్ణముగా ... నగరము ... మాత్రము ... స్థానములలో ... మానవులు ... ముఖ్యమని ... ప్రపథమున ... ప్రాచీనా చారములు ... ప్రత్యేక ... ఉపాధ్యాయులు ..."

పిమ్మట అధ్యక్షులు వ్యవసాయ, వాణిజ్య, దేశాంతర విద్యా విధానములను గూర్చి ... మార్పులను ... తెలిపిరి ... ప్రస్తుత విద్యా ... విద్యార్థులు ... అధ్యక్షులు ... రాష్ట్రము ... వివరించిరి.

[మిగతభాగములు రాబోవు సంచికలో ప్రకటింపబడును] గో. ప

కాలమాన నివేదిక

ఫ ౨౮ ఆఖారు ౧౯౩౮ సాలు

రాయచూరు జిల్లాలో కొన్నిచోట్ల గొప్పగను, కొన్నిచోట్ల తేలికగాను వర్షము కురిసినది ... కొన్ని జిల్లాలలో కొన్నిచోట్ల తేలికగాను ... కురిసినది. ... తేలికగా కురిసినది. ... ౧.౦౯ అంగుళము ... (రాయచూరు జిల్లా)లో ... ౧.౦౭ అంగుళము ... వరంగల్లులో ... ౧ ... ఇంచీలు కురిసినది. ...నది.

పైరు

కరీంనగరము, గుల్బర్గా, రాయచూరు ... కొన్ని ప్రాంతములలో ... నిజామాబాదు ... మహబూబునగరము, ... జిల్లాలలోని కొన్ని ప్రదేశములలో ... రాయచూరులో ... లాభము గాను ... దేను.

కరీంనగరము, మెదకు, గుల్బర్గా జిల్లాలలోని కొన్ని ప్రాంతములలో ... నిజామాబాదు ... కొన్నిచోట్ల ... బాగుగా ... రాయచూరు జిల్లాలో ... చాలవరకు బాగున్నది ... గుల్బర్గా రాయచూరు ... జిల్లాలలో ... దొరకుచున్నవి. గుల్బర్గాలో పశువులకు మేతలేదు. రాయచూరులో ... కష్టము గానున్నది. వరంగల్లు, కరీంనగరము, ... నిజామాబాదు, నల్గొండ, నాందేడ్ ... రాయచూరు జిల్లాలలో పశువులకు ... కలియున్నవి.

ధాన్యముల ధరలు

గోధుమలు	౧౨	౧౮
బియ్యము	"	౯
జొన్నలు	"	౧౨



గోలకొండ పత్రిక

శ్రీభావనామ సం॥ కార్తీక శు॥ ౭

సోమవారము

సంఘసంస్కారణములో స్త్రీలు

ఈనవంబరు ౨ వ తేదిశుక్రవారమునాడు బషీరుబాగులో జరిగిన హైదరాబాదు మహిళా మహాసభయొక్క సమావేశమునాడు యువరాజ్ఞిగారు స్త్రీజనమునకు నిర్ణయించిన ఆదర్శము గొప్పది, అతివిశాలమైనది, స్త్రీహృదయమునకు తగినట్టిది. అట్టి ఆదర్శమును సాధించుటకై, యువరాజ్ఞిగారు విశదము చేసినట్టుల, స్త్రీలందరును ఐకమత్యముతోను, శ్రద్ధతోను యత్నించినచో క్రమేణ యీాదక్కనునిజాంరాజ్యమునందటిని నిజముగా ఒక గొప్ప "ఆశ్చర్యప్రపంచము"నుగ మార్చవచ్చును.

యువరాజ్ఞిగారుచెప్పిన ఆదర్శమేమన-- మానవసేవ. మానవసేవచేయువారికి ఓపిక, సానుభూతి, మృదుహృదయము —— ఇట్టిగుణములు ముఖ్యములు. సాధారణముగా యిట్టిగుణములు పురుషులలోకంటె స్త్రీలలోనే యెక్కువ సైజమైనవి. పలుమారు గాంధిమహాత్ముడుకూడ మానవసేవావిషయమున స్త్రీలను యెక్కువగ ఉపకరించునట్లు ప్రశంసించియున్నారు. కాబట్టి నిజముగా మానవసేవ జేయదలచిన స్త్రీలకుఆటంకము లేని దేశము యెంతో అదృష్టముగలది.

ఇప్పుడు స్త్రీలు బహిరంగముగా ప్రజాసేవ చేయుటకు ఆటంకములున్నవి. వీటిలో ముఖ్యమైనది సాంఘికము. కాబట్టి స్త్రీలు మానవసేవాదర్శమును నిరాటంకముగ సాధించుటకుముందు సాంఘికదురాచారములను గోడను పడగొట్టవలసియున్నదికాబట్టియేయువరాజ్ఞిగారుసంఘసంస్కారణనుగూర్చి ప్రత్యేకముగ జెప్పినిరి. మన దేశములో జరుగవలసిన సంఘసంస్కరణ యెంతయోగలదని యువరాజ్ఞి గారు చెప్పినమాట వాస్తవము. శ్రీవారుచెప్పినట్లు, ఈదారిద్ర్యము అనేకకుటుంబములను పీడించుటకు సంఘ కంటకములుగానున్న మూఢవిశ్వాసములు, సంపూర్ణకారణము కాకపోయినప్పటికిని ముఖ్యకారణములలో నొకటైయున్నది. నిష్ప్రయోజనములైన అనలుమొదట మహర్షులచే ఉద్దేశింపబడిన తత్వమునే గోల్పోయిన ఆచారమును విశ్వసించి అనేకులు లేనిపోనిఖర్చులుచేసి తుదకు ఋణభారమునకు లోనై దరిద్రులగుచున్నారు. గృహిణులగుటచే స్త్రీలు శ్రద్ధవహించిన యీాపరిస్థితులు చాలవరకు క్రమముగా బాగుపడగలవు తమతమ యిండ్లలో పట్టిఆచారమాత్రములకై నిష్ప్రయోజనములు అగు వ్యయములు లేకుండ జూచుటకు ప్రతిస్త్రీయు ప్రమాణము చేయవలయును. మానవసేవ చేయవలయును అనుకోరిక స్త్రీకి కల్గినచో వారవారియిండ్లలోనే చేయవలసినదెంతయో కలదనుట నిక్కము.

కేంద్రసంఘ ప్రచారము

కేంద్రసంఘ పక్షమున నిజాంరాష్ట్ర తృతీయాంధ్రమహాసభకు ప్రతినిధుల చేర్పుటకుగాను చేసిన ప్రచారవివరము.

జనగామ

౨౬-౧-౪౪ ఖమ్మమునుండి యీాగ్రామమునకు రాబడి శ్రీయుతులు. రామిరెడ్డి, ఆనంతరెడ్డి రాజరెడ్డిగారలను కలిసి పలువురిని సమావేశపరచి మహాసభాభిప్రాయములను విశదపరచనయినది. ౭ గురు ప్రతినిధిటిక్కెట్లును తీసుకొనినారు శ్రీయుతులు యింకాపలువురిని ప్రతినిధులుగా చేర్పరమటకు వాగ్దత్తము చేసిరి

చెరియాల

౨౮-౧-౪౪ సాయంత్రం ౪ గంటలకు చేరుకున్నాను. మరునాడు శ్రీయుతులు, బాలకిష్టారావు, చంద్రమౌళి గారలు కలిసి రెండుటిక్కెట్లు తీసుకొనిరి. పురవాసులెవరును కలియవందున మధ్యాహ్నముకాకుతో సిద్దిపేట చేరితిని.

సిద్దిపేట

౩౦-౧-౪౪-న శ్రీయుతులుకోమరవెల్లి జోగయ్య రెడ్డి గారు వీరేశలింగప్ప గారలు శ్రమయునక యింటింటికినాతో పాటుతిరిగి సభాభిప్రాయములను తెలిపి ౪ టిక్కెట్లు ఖర్చుచేయించిరి ౧-౨-౪౪ న శరభేశ్వరాలయములో భజనపరులనుసమగూర్చి వర్తకసోదరులు సమావేశమైయుండె నచటికేగి మానవధర్మమునుగురించియు రాజభక్తి దేశసేవనుగురించియు ప్రబోధము చేయనయినది

ఆలేరు

౨-౨-౪౪ న ౧ గంటకు కారులోచేరుకుంటిని పరియైన ఉత్సాహులు యెవరు కనుపించనందున వెంటనే భోజనముచేసి కారులో భువనగిరి వెళ్లినాడ.

౩-౨-౪౪ న గంజాలోపలువురు వర్తకులనుకలిసినాను ౪ గంటలకు గ్రామములోకివెళ్లి శ్రీవిజ్ఞానాంధ్ర గ్రంథాలయము కార్యదర్శులను శ్రీయుతులు సత్వాల వెంకటరావు, జంగిడిసర్వయ్య గారలను కలిసితిని. ౨ టిక్కెట్లుఖర్చుచేయించి ౪౦ టిక్కెట్లుఅవగా (రు ౪౦-౦-౦) ఆలంగలవి తీసుకొని ఖర్చుచేయుదుమని వాగ్దత్తము చేసియున్నారు.

ఘటుకేసరము

౪-౨-౪౪ న భువనగిరినుండి సాయంత్రం ౫ గంటలకారులో ఈగ్రామము రాబడి ధర్మశాలలోబసచేసితిని. మరునాడు భోజనానంతరం కొండాపురమువెళ్లి శ్రీయుతులు కొమ్మిడి నారసింహారెడ్డిగారిని కలసి ౪౦ ప్రతినిధి టిక్కట్లు పుస్తకములు యిచ్చితిని శ్రీయుతులు మహాసంతోషముతో ప్రతినిధులచేర్పుటకు వాగ్దత్తము చేసియున్నారు.

హైదరాబాదు

౭-౨-౪౪ న కొండాపురమునుండి కేంద్రసంఘకార్యదర్శిగారి దర్శనార్థమై రైలులో ౧౧ గంటలకు హైదరాబాదుచేరినాడ

ఈయుద్యమమునకు సైమదహరించిన ప్రముఖులెల్లరు సహాయమొసర్చియు, సహాయమొనర్చుటకును వాగ్దత్తములు చేసినందుల కెంతయు కృతజ్ఞులు

ముఖ్యగమనింపు

జనగామ, చెరియాల, సిద్దిపేట మొదలగు గ్రామముల పారిశుద్ధ్య విషయమున లోకల్ ఫండు మెంబర్లయొక్క శ్రద్ధయింతింతయని చెప్పవలదికాదు చూచియే తీరవలెను పాపము గ్రామవాసుల నాసికారంధ్రములు తుప్పుబట్టియుండవచ్చును లేనిచో వారాయుర్వ్యాసన కెట్లు తాళగలరు!

ఇట్లు

మంత్రిప్రగడ వెంకటేశ్వరరావు,

కేంద్రసంఘ ప్రచారకుడు

విజ్ఞప్తి

శ్రీయుత మంత్రిప్రగడ వేంకటేశ్వరరావు గారు ౨౭ ఆజాదు ౧౩౪౪ ఫసలినుండి కేంద్రసంఘముపక్షమున ప్రచారముచేయుచున్నారు వీరు ఆంధ్రజిల్లాలలో, తృతీయాంధ్రమహాసభ విషయమునను, మొత్తము ఆంధ్రోద్యమ విషయమునను, ప్రచారము సల్పెదరు వీరివద్ద కేంద్రసంఘప్రచారములగు అనుభూపకములు దొరకును. కనుక వీరిప్రచారమువలని లాభమును దేశీయులు పొందెదరు గాక.

తృతీయాంధ్ర మహాసభకు ప్రతినిధులుగా వెళ్లగోరు మహాశయులు ప్రతినిధిరుసుము ఒక్కొకరు ఒక్కొక రూపాయచొప్పున వీరికిచెల్లించి రశీదుపొందవచ్చును. అట్టివారిపేర్లు వీరు అహ్వానసంఘమువారికి తెలిపి రిజిష్టరు చేయించుచుండెదరు

రాబోవు తృతీయాంధ్రమహాసభ చాలముఖ్యమైనది. కేవలము రాజకీయేతరము. దీనిలో ఆంధ్రులగువారు అందరును చేరవచ్చును. కనుక ఆంధ్రసోదరులును సోదరీమణులును ఈ మహాసభలో ప్రతినిధులుగాచేరి పాల్గొని దేశముయొక్క భవిష్యత్తును ప్రకాశవంతముగా చేయ ప్రార్థితులు.

తృతీయాంధ్ర మహాసభ మనదేశీయులందు వృద్ధిమార్గోపయోగకరములగు విషయములందుఅభిప్రాయములసమీకరించుటకును, స్వతంత్రములగు భావములను రాజకీయేతరవిషయములందు నిర్మించుటకును సమావేశమగుచున్నది ఇందు తీర్మానములు వాదోపవాదముల పైన బహుజనాభిప్రాయములను బట్టి జరుగగలవు, అనుకూలాభిప్రాయము కలవారికిని ప్రతికూలాభిప్రాయము కలవారికిని సమముగానే యవకాశము లొసగబడును ఇదియేయిట్టి మహాసభల సంప్రదాయము. కనుక పూర్వాచార పరాయణులైననుసరే నవీనులైననుసరే సదయహృదయముతో, న్యాయభావములతో, దేశోన్నతినిగోరి ఈమహాసభయందు పాల్గొనవలయును స్త్రీలసభకూడ అదివములలో జరుగుచున్నది మాఆంధ్రసోదరులు తమసతులను సోదరీమణులను ఇట్టి సదవకాశమొసగి దేశాభివృద్ధికి తోడ్పడెదరు గాక!

సురవరము ప్రతాపరెడ్డి

మాడపాటి హనుమంతరావు

ఆంధ్రజన కేంద్రసంఘ కార్యదర్శులు.

నూతన పురపాలక సంఘసభాసదులు

పురపాలక సంఘసభ్యులపట్టీషింతవరకు గవర్నమెంటువారు బాజాబిత ప్రచురించలేదు కాని మనకిదివరకే ప్రజలచే ఎన్నుకొనబడిన మరియు ప్రభుత్వముచే కోరబడినవారందరు యించుమించుగ తెలిసినవారే. పట్టభద్రులనుండియే వకరుఅభ్యర్థి నెన్నుకొనవలసియున్నది దానికి తేదీ నిర్ణయము పాయినది.

ఎన్నుకొనబడిన సభ్యులఫలితము మొత్తముమీాద చెడ్డగలేదు వోటర్లలో చాలాభాగము ఏమి తెలియనివారే ఈ అపరిచయము ఎన్నికలలో బాగుగకనిపించుచున్నది మొదటనేమేము ఎన్నుకొనబడిన సభ్యులవిషయమైఅభిప్రాయము వెల్లడించలేము ఎన్నుకొనబడిన సభ్యులలో చాలమంది యోగ్యులును నగరపు సమస్యలలో చాల అభిరుచితో పనిచేయువారునుగలరు, కాని ఎన్నికలలో చాలభాగము మాత్రమెప్పుడు జనసామాన్యముపేరలో మాత్రము పాల్గొనచూడలేదు. వీరుకూడ ప్రజాసేవ చేయుకోరుదుండవచ్చును. దీనిని జాలముగాగొని నగరవాసుల మనంబులు చూరగొనగలరని మా ఆశయము.

యీసారియే కోరుకొనబడిన సభ్యులకుపట్టినది. మొత్తముమీాద కోరుకోబడిన సభ్యులు చాలాయోగ్యులు. దొరకతమువారెప్పుడు ఏర్పరచినను యోగ్యులనేఏర్పరచుదురు. అయిన నిక్కడికూడ ఒకగొప్పలోపముగలదు. ఏమన వీరిలోచాలమందిదొరతనమువారిఉద్యోగులే. రెండవలోపమేమన వీరిలో చాలమంది ఎప్పుడునగరసమస్యలలో కానిసేవలోకాని పాల్గొననివారుకారు. వీరికన్న మంచివారు మాపట్టణములో దొరకరని చెప్పలేము. మాకువీరి నియామకములలో పురపాలక ఉపాధ్యక్షులగు పింగిలి వెంకటరామారెడ్డిగారు, లేక మేజరునాయుడుగారు, మాడపాటి హనుమంతరావుగారి యిటువంటి కార్యకుశలురిందులోలేరు వీరిని నిర్ణయించు అధికారము సర్కారువారిదేఅయినను వారునిర్ణయించు సమయములో మాత్రము ప్రజలయోగక్షేమములందు పట్టణసమస్యలలో పరిచయముగలిగినవారనే నిర్ణయించినయెడల మంచిదని బాగుండును

రయ్యతు

హైదరాబాదు ఉపాధ్యాయుల మహాసభ

హైదరాబాదు: ౯-౧౧-౧౯౩౪ శుక్రవారము

హైదరాబాదు ఉపాధ్యాయులపక్షమున జరుగుమహాసభ గవర్నమెంటు సిటీకాలేజిహాలునందు ౯-౧౧-౧౯౩౪ శుక్రవారమునాడు సమావేశమయినది. ఇది యెనిమిదవ మహాసభ.

మహాసభ ఉదయము ౯-౩౦ గంటలకు ప్రారంభమయినది, ఉస్మానియా యూనివర్సిటి ప్రొఫెసరు చాన్సలరు మిస్టరు ఏ. ఎచ్. మెకంజీ ఎం.ఏ సి యస్ ఐ సి ఐ.ఇ. గారును, విద్యాశాఖాధిపతి ఖాన్ ఫజల్ మహమ్మదుఖాన్ సాహెబుగారును, మిస్టరు సయ్యదుఅలీ అక్బరు ఎం. ఏ డివిజనల్ ఇనస్పెక్టరుగారును, మిస్టరు ఎస్ ఏ ఆజం, ఎం. ఏ. సిటీకాలేజి ప్రిన్సిపాలు గారును, మిస్టరు సజ్జాదుమిర్జా, ఎం. ఏ. ట్రయినింగు కాలేజి ప్రిన్సిపాలు గారును, నవాబు మెహదీయారుజంగు బహద్దరు రాజకీయామాత్యులును మొదలగు ఉన్నతాధికారులును ఉపాధ్యాయులు అనేకులును సభకు వచ్చియుండిరి. జిల్లాలనుండియు పెక్కుమంది ఉపాధ్యాయు

డు విచ్చేసియుండిరి. పాఠశాలయందు ప్రక్కరకొయుండెను.

మిస్టరు పీ పెచ్ కే ఎం ఏ సి యస్ బి కి. ఆ ప్రొఫెసరు ఉస్మానియా యూనివర్సిటీగారు అధ్యక్షత వహించిరి.

ప్రారంభమున కుమారీలును, వేదమంత్రములును ప్రార్థనలు సలుపబడెను. పిమ్మట మిస్టరుగారు స్వాగతోపన్యాసము చదివిరి.

తరువాత అధ్యక్షులవారు తమ అధ్యక్షోపన్యాసమును గావించిరి. తరువాత యుపాధ్యాయసంఘ కార్యదర్శిగారు వార్షికనివేదికనుచదివిరి. మిస్టరు సయ్యదు అలంగారును మరికొందరును విమర్శనాత్మక యుపన్యాసములను గావించిరి.

౧౧-౩౦ గంటలకు ఉదయపు సమావేశము ముగిసెను.

విద్యావిషయక ప్రదర్శనము మాదిరిపాఠములు

గురువారము

హైద్రాబాదు ఉపాధ్యాయుల మహాసభ సందర్భమున తా-౧౧-౧౧-౧౯౩౪ గురువారమునాడు విద్యార్థులచే తయారుచేయబడినవస్తువుల ప్రదర్శనోత్సవము ఎం. బి. హైస్కూలు నందుగావింపబడెను. మిస్టరు ఏ. ఎచ్. మెకంజీ, ఎం. ఏ సి యస్. ఐ, సి. ఐ. ఇ. ప్రోవైసుచాన్సలరు ఉస్మానియా విశ్వవిద్యాలయముగారు ప్రారంభోత్సవమును గావించిరి.

మిస్టరు మెకంజీగారును, వారిసతీమణియు విచ్చేయగనే విద్యాశాఖాధిపతులగు ఖాన్ ఫజల్ మహమ్మదుఖానుగారు వారికి స్వాగతమిచ్చిరి. విద్యాశాఖ సంబంధులగు పెక్కుమంది ఉన్నతాధికారులు యుపాధ్యాయులును దయచేసిరి.

ప్రదర్శనము అత్యుత్తమవస్తుసంభరితమై మిగులజయప్రదముగనుండెను. ఆల్ సెయింట్సు హైస్కూలువారి చార్త్రకపటములు, మద్రాసు అలియావారి హిందూదేశపు పంటలపటము, ఉస్మానియా స్త్రీలకాలేజివారి కుట్టుపనులు, అనిముకేగర్ల్సువారి బెత్తపుఅల్లికలు, సికింద్రాబాదుసర్ విలియం కార్టను స్కూలువారి చేతిపనుల ప్రదర్శనములు, ధర్మవంతు హైస్కూలువారి మట్టిబొమ్మల మాదిరిలు, ముఖ్యముగా పేర్కొనదగినవై యున్నవి.

ఈప్రదర్శన వస్తువులను నిర్ణీతులయిన పరీక్షకులు ఇదివరకే పరీక్షించియుండిరి మిస్టరు మెకంజీగారును, వారిసతీమణియు వానినన్నిటి గాంచి ఉపాధ్యాయుల కార్యశాల్యమునకు తమసంతోషమును తెలిపిరి.

ఈక్రింద వివరించినరీతిగా ఆయాపాఠశాలలలో బహుమానములును యోగ్యతాపత్రములును లభించినవి:—

సెయింటుజార్జి గ్రామరుస్కూలు	౩
ధారుల్ ఉలూం హైస్కూలు	౩
ఉస్మానియా స్త్రీల శాలల	౨
మోడల్ ప్రైమరీస్కూలు	౫
దిమోస్టు హోలీరోజరీకాన్వెంటు	౪
ఆల్ సెయింట్సుఇన్ స్టిట్యూటు	౨
మెథడిస్టుబాలుర హైస్కూలు	౨
గవర్నమెంటు మిడిల్ స్కూలు, ఉర్దుషరీఫ్	౧
గవర్నమెంటు హైస్కూలు చెంచల్ గూడ	౧
[illegible] యంకార్టను స్కూలు, సికింద్రాబాదు	౧
గవర్నమెంటుమి డ్ల్ స్కూలు, ముస్తయిదుపురా	౧
గవర్నమెంటుమిడిల్ స్కూలు ధాగంజ	౧
[illegible] హైస్కూలు	౧
[illegible] హైస్కూలు, మదిలీకమాన్.	౧
[illegible] మనూటు ప్రైమరీ స్కూలు	౧
[illegible] కసెంగు ప్రైమరీస్కూలు, చాదరఘాటు,	౧

[illegible] మాదిరిపాఠములతరగతులు నిర్వహింపబడెను [illegible] ధ్యాయులనేకర్యాదిము ఈతరగతులు పట్టణములోని [illegible] ప్రదేశములందు జరుపబడెను.

[illegible] డి సి భోగ్లె, బి ఎ. బి, టి. గారు „ప్రైమరీ స్కూల్ [illegible] గణితము బోధించుట" మనుగూర్చి ఉర్దుడులో వాంఛలి హైస్కూ [illegible] మాదిరిపాఠమును బోధించిరి.

[illegible] ఎస్. ఎం. [illegible] బి.ఏ [ఢిల్లీను] ఎం.ఆర్. ఎస్. టీగారు [illegible] మిడిల్ తరగతులయందు భూగోళశాస్త్ర బోధనము [illegible] ఇంగ్లిషులో సెయింటుజార్జి గ్రామరుస్కూలునందు [illegible] పాఠము బోధించిరి.

[illegible] హై, మిడిల్ తరగతులలో [illegible] నుగూర్చి [illegible] గ్లీషులో మెథడిస్టు [illegible] పాఠమును బోధించిరి

[illegible] బి ఏ ఎల్ టిగారు ప్రైమరీ స్కూల్ [illegible] స్త్రీ బోధనమునుగూర్చి ఉర్దులో [illegible] మాదిరిపాఠమును బోధించిరి.

సంస్థాన ప్రజలపట్ల కాంగ్రెసు వైఖరి

కాంగ్రెసు అధ్యక్షుని ప్రకటన

పాట్నా: నవంబరు౩:—

„౧౯౩౪లోజరిగిన కాంగ్రెసుమహాసభలో సంస్థానముల ప్రజలపట్ల కాంగ్రెసువారిభావము స్పష్టపరుపబడెను. అదియేయిప్పటికిని అమలులోనున్నది" సంస్థానముల ప్రజాప్రతినిధిసంఘముల నేర్పరచి వాటిపై ఆధారపడిన బాధ్యతాయుతప్రభుత్వమును సంస్థానాధిపతులు నెలకొల్పవలెను. ప్రజలుసభలుచేయుట ఉపన్యాసములనిచ్చుట పత్రికలలో ప్రకటించుట, మున్నగుహక్కులను ప్రజలఆర్థప్రాణములకు భద్రమునొసగుట మున్నగుప్రధానహక్కులనొసగుము సంస్థానాధిపతులు వెంటనేచట్టములను ప్రకటనలనుచేయవలెను అని కాంగ్రెసుమహాసభవారు కోరుచున్నారు. కాంగ్రెసు మహాసభవారు సంస్థానములపట్ల సానుభూతిని ప్రకటించుచున్నారు. సంస్థానములలో సంపూర్ణబాధ్యతాయుత ప్రభుత్వము నేర్పరుచువిషయమున వారు శాంతియుతముగను న్యాయముగను జరిపెడు ఆందోళనమున కాంగ్రెసుమహాసభవారు వారికిసహాయముచేసెదరు."

అనుతీర్మానము కలకత్తాలో ౧౯౨౮లోజరిగిన కాంగ్రెసుమహాసభలో నామోదింపబడెను

సంస్థానములలో కాంగ్రెసుసంఘముల నేర్పరుపరాదని కాంగ్రెసుప్రధానవాయకులు కొందరు తెలిపినట్లు తమవార్తాయుదారోదనమువారిటీవల నొక ప్రకటనచేసిరని నాకు తెలిసినది. నాకుతెలిసినంతవరకు కాంగ్రెసుప్రధానవాయకు

శ్రీ ఘ. వ. నిజాం సంస్థానపు రైల్వే

ప్రకటన

౩ ఆఘాస్టుమిక్సుబండి అల్వాలలో ఆగుట ౧-౩౮ వ సం॥ వ తేదినుండి మరల తెలియజేయునంతవరకు సికింద్రాబాదు నుండి ౪ గం॥ కు బయలుదేరి పోవు నెం. ౩ ఆదిగువ మిక్సుబండి అల్వాల ఆరోగ్య శిబిరములో రోగుల అనుకూలము కొఱకై అల్వాలస్టేషను ఆగును.

(ఆజ్ఞచేత)

సికింద్రాబాదు (దక్కన్) ఆక్టోబరు ౧౯౩౮ } వి. చ్. ఇ. విలియంసు, చీఫ్ ట్రాన్స్పోర్టేషన్ సూపరింటెండెంటు

కడపటి వార్తలు

తలపుతో త్రైలుకదల్చు యంత్రము

అమెరికాలో మేజరు రేను దు తీరిప్పుగా ఒక యంత్రము కనిపెట్టినారు. ఈ యంత్రము పేరు హెల్యాముసోస్కోపు. దాని సహాయముచే తలచుకొన్నంత మాత్రాన నే త్రైలును కదల్పగల్గుటయే గాక యితర పనులను గూడ చేయవచ్చును.

ఈ యంత్రములో రెండు గంగాళములుండును; అవి ఒకదానితో నొకటి సంబంధము లేక యుండును. మేజరుగారు నిశ్చలచిత్తుడై ఆలోచించును. ఆయన ఆలోచనా తరంగముల లోలకంగాళములు గిరగిర తిరుగును. అప్పుడు అదృశ్యమైన ఒక కిరణము లేచి ఒక వైర్లెస్ ట్రాన్స్మిటరు పని చేయించును. ఆ ట్రాన్స్మిటరు ప్రదర్శనగనే త్రైలు కదలును. ఇట్టి రైలుబండియే గాక యితర విధములైన యంత్రములు గూడ నడిపింపబడవచ్చునని మేజరు చెప్పుచున్నాడు.

ఇంకొక పని. హెల్యాముసోస్కోపుకు తగిలించి రెండు పట్టునూలు ఉండలుండును. ఆ పట్టునూలు ఉండలనుండి రెండు లోహపు రేకుల ముట్టలు వేసులుగా వ్రేలాడుచుండును. "ఏదో ఒక పట్టునూలు ఉండపై నీ దృష్టి నిల్పుము" అని మేజరు అడుగును. నీవు దృష్టి నిల్పిన దారము వెంటనే అపరిమితముగా ఆదరణారంభించును.

ఇంకొకటి. మేజరు నీ చేతిలో పట్టుకొనవలసినది ఏదో యొక వస్తువునిచ్చును. దానిపై నీ దృష్టి నిల్పవలెను. తర్వాత అతడు నీవు ఏ పట్టునూలు ఉండవద్దకు తీసికొనిపోయిన ఆ పట్టునూలు ఉండ గిరగిర తిరుగును.

ఈ హెల్యాముసోస్కోపు అటువంటి వస్తువు గాదు దీనిని చేయుటయందిమిడియున్న మూలసూత్రము యేమనగా మనుష్యులు ఆలోచించునప్పుడు ఆలోచనా తరంగములు జనించును. అవి గాలిలో ప్రవేశించును దీనిని బట్టి చూడ ఎప్పుడో ఒకప్పుడు యితరుల మనస్సులలో నున్న దానిని యేదో యొక విధమగు వైర్లెసు ద్వారా గ్రహింపవీలగునని నమ్మవచ్చును.

ఆంగ్లేయ స్త్రీకి నిజాం రాజ్యములో జాగీరు

ఐర్లెండు దేశమందున్న ఆంగ్లేయ స్త్రీ యొకతె హైదరాబాదు రాజ్యములో ఒక పెద్ద యస్టేటును పొందవచ్చునని ఒక లండను పత్రిక తెల్పుచున్నది. ఆమె పేరు డెలాఫెను. ఆమె ఒకటా ర్క్యూరెంకు యొక్క కూతురు నవాబ్ సయ్యదు సదత్ అలీఖానును పెండ్లియాడెను, పోయిన సెప్టెంబరు నెలలో ఆయన మరణించెను. ఆమె యిప్పుడు త్వరలో యిక్కడికి వచ్చి తన భూమి వంతయు చూడదలచుకొన్నది, ఆమెకు తన కెంత భూమి యున్నదియు తెలియదు అందువలన ఆమె మొదట అత్తగారి వద్దకు పోయి తన భూములు యొక్కడెక్కడనుండునదియు నెంతెంత యుండునది కనుగొనును. ఆమె నవాబుగారి వలన ఒక కొడుకు కలిగెను. అతడు పూర్తిగా తాయనను పోలియుండును. అతని అసలు పేరు లాంబాఫ్ అని రైనప్పటికిని ఇంగ్లండులో అతనిని "జోహానీ" అని పిలుతురు ఈ ఆంగ్లేయ బేగం సయ్యద్ సదత్ అలీఖానుయొక్క దస్తిర నివాస మేర్పరచుకొనదు గాని కొంతకాలము మాత్రము ఉండును.

జపాను పారిశ్రామికాభివృద్ధికి వాస్తవ కారణము

అక్టోబరు ౩౧ నాడు కలకత్తాలో రోటరీక్లబ్బు సభలో ఎం. హిండాగారు "జపానుదేశపు వర్తకాభివృద్ధికి నిజమైన కారణములు" గూర్చి యుపన్యాసము గావించిరి. జపాను దేశము మొట్టమొదట తన పరిశ్రమల నభివృద్ధి గాంచుకొనుట కెట్టి కష్టముల నెదుర్కొనవలసి యుండెనో ఉపన్యాసకులు బోధపరచిరి. చాలినంత పెట్టుబడి లభించకపోవుటయును, వడ్డీరేటు చాల అధికముగ నుండుటయును, మొదటి కష్టముగ నుండెను. రెండవది యంత్రసామగ్రి విదేశములనుండి దిగుమతి చేయబడవలసి యుండెను ఇందువలన పెట్టుబడి భారము మరింత అధికమయ్యెను పారిశ్రామిక శిక్షణము కావలసినంత లేకపోవుట మూడవ కష్టము. ఆధునిక పరిశ్రమలకు కావలసిన ముడివస్తువులను దేశములో నుత్పత్తి చేయుటకు తగిన యాధారములు లేకపోవుట నాల్గవ కష్టముగ నుండెను. అన్నిటికంటె ఎక్కువ కష్టమింకొకటి యుండెను. జపాను దేశము యొక్క విస్తీర్ణము చాల తక్కువ యగుటచేతను, తనకు స్వంతవలస స్థానములేవియును లేకపోవుటచేతను, తన వస్తువులను అధికముగ నుత్పత్తి చేయుటకు సాధ్యపడకుండెను. కానీ తుదకు, జపానుదేశము తన పారిశ్రామికాభివృద్ధికి మొదటియాటంకముగ నుండిన పెద్ద పెట్టుబడి భారము తొలగించుకొనగలిగెను. తన పరిశ్రమలకు కావలసిన యంత్రసామగ్రిని తానే స్వయముగ తయారుచేసికొనగలిగెను. ఇటీవల ప్రపంచమంతట వడ్డీరేటు తగ్గుటవలన పాశ్చాత్య దేశములందు వడ్డీరేటుతో సమానస్థాయికి వడ్డీరేటు జపానులో పెట్టుబడి లభించెను. కావున జపాను దేశమిప్పుడు ప్రపంచమందలి యితర దేశములతో సమానముగ నడువగలుగుచున్నది. తన పారిశ్రామిక విధానమందు పూర్వపు పద్ధతులను తొలగించుకొనును. ఆధునిక పద్ధతులను అనుసరించుచున్నది.

జపాను దేశములో కూలిరేట్లు తన పారిశ్రామికాభివృద్ధికి చాల అనుకూలముగ నుండుటయే తన వర్తకాభివృద్ధికి ముఖ్యకారణమని ఉపన్యాసకులు తెలిపిరి. జపానుదేశము చాల తక్కువ కూలిరేట్లకు పనివారలను నియమించుచు, అక్రమముగ పోటీకి దిగుచున్నదని కొలది సంవత్సరములనుండి మోపబడుచున్న నిందకు ఆధారము లేదనిరి. జపానులో కూలిపనివారల్లు తృప్తిపడుటచేతనే అచ్చట పరిశ్రమలభివృద్ధి యగుచున్నవి. మరియు జపాను ప్రభుత్వము ప్రాథమిక విద్యను నిర్బంధించుటవలన అచ్చట పనివారలకు తెలివితేట అధికమై వారు ఆధునిక యంత్రములతో మాంపటికంటె సులభముగ పనిచేయగలుగుచున్నారనియు, పాశ్చాత్య దేశములలో కార్మిక ప్రజలకంటెను జపానులో కార్మిక ప్రజలిప్పుడు యెక్కువ విద్యావంతులుగ నున్నారనియు జపాను ప్రభుత్వమిప్పుడు పారిశ్రామిక విద్యల నెక్కువగ పోషించుటవలన తన పరిశ్రమలు ప్రపంచముతో పోటీకి నిలువగలుగుచున్నవనియు ఉపన్యాసకులు తెలిపిరి.

హైదరాబాదు మహిళా మహాసభ

సాంవత్సరిక సమావేశము

హైదరాబాదు ౯ అగొ అక్టోబరు

హైదరాబాదు మహిళాసభయొక్క సాంవత్సరిక సమావేశము లేడిరెసిడెంటు బహద్దరు గారి అధ్యక్షతక్రింద మరియు యువరాజ్ఞిగారి పోషకత్వమున యీరోజు మూడున్నర గంటలకు బషీరుబాగులో జరిగినది. సుమారు నాలుగువందల స్త్రీలుండిరి. యువరాజ్ఞిగారు లేడిరెసిడెంటుగారికి, యుద్ధం జంగుపతిగారు యువరాజ్ఞికి పూలమాలవేసిరి. సంస్థానము పలుభాగములనుండి యుగొండప్రతినిధులు వచ్చిరి సమావేశకాలములో మహబూబలీగారు మైక్రోఫోనుల నేర్పరచి యుపన్యాసములను దూరమున్న వారికి గూడ అందరికి వినపడునట్లు చేసిరి.

అధ్యక్షుణిగారి యుపన్యాసమైన తర్వాత టాస్కరు సతిగారు ఒక వాజ్ఞ్మాలను త్రశ్రియును సభవారికర్పించిరి. తర్వాత మహిళాసభ యొక్క నివేదిక ఇంగీషు వుర్దూ భాషలలో చదివి వినిపించబడెను. తర్వాత వివిధ తీర్మానములు చర్చింపబడెను.

మ. ఘ. వ. నిజాం సంస్థానపు రైల్వే

ప్రకటన

క్రిస్మస్ మరియు క్రొత్తసంవత్సరపు సెలవులు, ౧౯౩౪-౩౫ తక్కువ ఛార్జి రిటర్ను టిక్కెట్లు

౧౯౩౪ డిసెంబరు ౧౪వ తేది శుక్రవారము మొదలుకొని ౧౯౩౪ డిసెంబరు ౩౧వ తేది సోమవారము వరకు రెండురోజులు కలిపి ఈ రైలుపై లోకల్ బుక్కింగులోను త్రూబుక్కింగులోను మొదటి, రెండవ, మూడవ తరగతుల టిక్కెట్లు క్రింద చెప్పబడిన ఛార్జీలకీయబడును:—

మొదటి తరగతి మరియు రెండవ తరగతి...	మామూలుగా ఒక ప్రయాణమునకగు ఛార్జియు ఇంక అందులో మూడవవంతున్ను.
మూడవ తరగతి అన్ని బండ్లలో	మామూలుగా ఒక ప్రయాణమునకగు ఛార్జియు, ఇంక అందులో మూడవ భాగమున్ను.

అయితే అధమపక్షము క్రిందియంత మొత్తము లైననుండవలెను.

	రూ—అ—పై
మొదటి తరగతి	౧౬—౧౩—౦
రెండవ తరగతి	౮— ౭—౦
మూడవ తరగతి అన్ని బండ్లలో	౩— ౩—౦

ఈ రిటర్ను టిక్కెట్లను కొనువారు తిరిగివచ్చు ప్రయాణమును ౧౯౩౫ జనవరి ౧౪ వ తేది లోగా ముగించవలెను.

ఇతర వివరములకును, ఇతర రైల్వేలపై యిచ్చు తగ్గింపు విశేషాంశములకొఱకును స్టేషను మాస్టర్లనుగాని ఈ క్రింది దస్కతుగలవారిని గాని కోరుడు.

సికింద్రాబాదు
అక్టోబరు ౩౦ ౧౯౩౪

(ఆజ్ఞచేత)
డి. బి. ట్రెవరు
చీఫ్ కమర్షియల్ మేనేజరు

యువరాజ్ఞిగారి ఉపన్యాసము


ప్రెసిడెంటుగారూ, సోదరీమణులారా, నన్ను సభావేదికపై నుపన్యసించుటకు కోరినారు. మీరొసగిన గౌరవమునకెంతో కృతజ్ఞురాలను. నేనంగీకరించుటలో కొంత వెనుకముందైనను నాలోపములు పరిగణింపబడవను సాహసమున నొప్పుకొంటిని. కొన్ని సంవత్సరములకుపూర్వము మన సంఘము కొద్దిపరిమాణముతో ఆరంభింపబడెను. ప్రపంచవస్తువుల ప్రారంభదశలో కొద్దిగా కష్టము గానుండును. మనసంఘముకూడ నట్టిస్థితిలో నుండెను. కాని స్త్రీపురుషుల అభివృద్ధితో కూడ మనసంఘముకూడ స్థైర్యానుభవశాలి యగుచున్నది ఇది మనసంఘ కార్యనిర్వాహకుల ప్రయత్న ఫలితము. మనయీఅభివృద్ధికి వీరే ముఖ్యులు. వారిపట్టుదలవల్లనే వివిధశాఖలలో మె లకువ కలిగినది. ఈసంఘాభివృద్ధికి హృదయపూర్వకమైన అభినందనములు. కాని మనసంఘము ఇప్పుడిప్పుడే ఆరంభదశలోనున్నదనియు, మరియు అభివృద్ధియొక్క దీర్ఘప్రయాణమిప్పుడిప్పుడే ఆరంభమైనదనియు మన సంఘాభివృద్ధి పరిమాణమైనదనియు, యీసంఘ స్థాపనోద్దేశ్యమేమైనదనియు మనకుకూడను ప్రశంసార్హమయిన భూతసేవోద్దేశ్యమేదియున్న మానవసేవయనియే నాయభిప్రాయము. కాని నాసోదరీమణులు నన్ను క్షమించిన, స్త్రీపురుషుల మానవసేవకొరకేయని సగర్వముగా చెప్పగలను. మానవసేవయే స్త్రీలకు ప్రత్యేకగర్వకారణము. మానవసేవ ప్రేరణమే యీసంఘస్థాపనకు కారణము. యీకారణముచేతనే ప్రపంచములో యిట్టిసంఘములు స్థాపింపబడుచున్నవి. స్త్రీజాతి యీ ప్రత్యేకకారణమువల్ల గర్వపడవచ్చునని మరల నొక్కివక్కాణింపగలను. ఏలయన, భగవంతుడు మానవసేవకొఱకు బాలస్త్రీనే సృష్టించెను. నేనుయీ క్షేణ అభివృద్ధి నభినందించుచు మన నిజమైనపని యిక్కడినుండియే ఆరంభమయినదని జ్ఞాపకమునకు తేదలంచెదను. యీఘనకార్యమునకు నిర్మలమైన కార్యశూరత కావలసియున్నది

స్త్రీజాతిగొప్పగుణములలోనొకటి నిర్మలకార్యశూరత్వము మనయందరకున్న యీఘనకార్యమునకు కావలసియున్నది నిజమైనసేవకొరకుటాస్కరు సతి వారికార్యనిర్వాహములను వుదాహరణముగా పేర్కొనుట నాకెంతయోసంతసము వీరు స్త్రీలకొరకు వసతిగృహములు,మరి యుద్యోగినులు సమకూర్చుచున్నారు యిన్నికష్టములున్న పుట్టికనిస్వల్పకాలములోనే వీరువసతిగృహముకొక్కదొంతినము వ్వారిమండి సెంకిరూ ౧౦౦౦సహాయముయువిద్యాశాఖవారిగుంటాయిష్టువలన పొందుటలో విజయమునొందిరి. టాస్కరుసతిగారికినువీయువారికార్యనిరాకులకు నాహృదయపూర్వకము లైన అభినందనములు. వారి భవిష్యత్కృషి సంపూర్ణవిజయమగుగాక. ఇట్టిగౌరవనీయులగు స్త్రీరత్నములకు త్సాహకరమైనప్రయత్నములు లేనివిజయమర్మములు. వీరిపరస్పరసంయోగాచరణయేవీరియొక్క యీమా సంస్థసేవయొక్కమూలము.

నాప్రియసోదరీమణులారా! స్త్రీలముఖ్యమైజగుణములనింతకే యుల్లేఖించియుంటిని. ఆదిమానవసేవ దివికిసర్వమైనచింతిన, సహాకారము విజయకాంక్షకు నెంతయోయుపకరమనివాక్యబలముగాతోచుచున్నది ఈసమయమునకుకూడ నాప్రియసోదరీమణులయందరకు నాహార్దముగా మిసెస్ హాకెటుమరియుప్రశంసనాప్తులై నావారియులకుకూడ ప్రయత్నములచేజరిగినగొప్పవిజయమునకు సంతోషముగా పేర్కొనుచున్నాను. వీరుసికింద్రాబాదులో నున్నసె. అక్కప్రపంచమునకుమాదుకోజాలుపజయమంతము గడిపించిరి స్త్రీలవిశనత్యముతో కార్యదీక్షవహించిననెము చేయుటకు మన సంస్థయొక్కసభ్యులుకూడ పరస్పర కార్యదీక్షతో రాష్ట్రములోనియితరజాతులతోకూడసహకారము సంపాదించి మనపనినిపట్టుదలతో చేసినయెడల యీదిక్కునదేశము నంతటను ఒకగొప్ప ఆశ్చర్యప్రపంచము, గాజేయుగలము. ఈసంస్థనభపత్యము పాతకాలలనువిజయవంతము గానడిపించుటచేయీసంఘము విద్యాశాఖసభ్యులకూ తమునకృతజ్ఞతాపాత్రులు. వారు తమువిధులను సరిగా గ్రహించి చాలనేర్పుతో నిర్వహించినారు.

నేనునిజమైనసేవాపరాయణత్వము దీక్ష. సహకారములదతనే గెలుపుగలుగునని చెప్పుచుంటిని ఇప్పుడు నేను నాయటువంటి ప్రజలసభ్యురాలికిచెప్పునదేమన, ఏయువతిగాని సేవచేయకోరికకలిగియున్న తనబంధువర్గములో నేచాలచేయవచ్చును, ఇట్లుచేయుట సులభము గాయితరులసహాయ్యముకూడనవచ్చును తనసేవావరణమునువిశాలపరచుకొనవచ్చును. సెలవుచెప్పబోలమున ఒకముఖ్యవిషయమును నొక్కి చెప్పదలచుకొన్నాను. మన సంస్థ పేరు ...

ప్రైమాఫోన్ పోర్టబుల్



అందమైన క్యాబినెట్టులో తయారు చేయబడినవి దృఢమైన నిర్మాణము చక్కనిడిజైనులు. అనేకరంగులలో బాగుగా పాలిషు చేయబడినవి శాస్త్రప్రయుక్తముగా తయారుగాబడినవి స్విస్ రకము స్టీల్ మోటారులు అమర్చబడియున్నవి. బాల్ బేరింగులు సక్రమస్థితిలో నున్నవి, S ట్యూబులతో కలరమ్సు కలిగి విస్పష్టమై మనోహరమైన శబ్దమును పుట్టించును ఇవిఅన్నియు కలిగియుండి, ప్రైమాఫోనులు ప్రపంచమునందలి గొప్పరకము ఫోనులకు సమానముగా నుండును.

హిందూదేశమున నిది గత ౨౫ సం॥లనుండి వాడబడుచున్నవి ప్రైమాఫోనులు బాగుగాపనిచేయుచు పాశ్చ నాణ్యముగలవై యున్నవి. మంచిరకముఫోనులలో బాగుగా పనిచేయు ననుటకు ప్రైమాఫోనులకు గలిగిన విఖ్యాతియే ప్రబల నిదర్శనముగా నుండగలదు.

మాడల్ నెం. ౧౫౦ డబుల్ స్ప్రింగ్ రు	౬౦
మాడల్ నెం ౧౫౫ డబుల్ స్ప్రింగ్ రు.	౭౦
మాడల్ నెం. ౧౬౦ డబుల్ స్ప్రింగ్ రు.	౮౦
మాడల్ నెం. ౧౭౦ డబుల్ స్ప్రింగ్ రు.	౧౨౫
మాడల్ నెం. ౧౭౫ త్రిబుల్ స్ప్రింగ్ రు.	౧౫౦

ఇతరరకము ఫోనులనుకొనుటకు ముందుగా సమీపముగల మీగ్రామోఫోను డీలరునొద్దకువెళ్లి ప్రైమాఫోనులను చూడుడు యితర ఫోనులకంటె యివియే శ్రేష్ఠతరమైనవని అపుడుమీరు గ్రహింపగలుగుదురు

ఇండియాలో ఏరైల్వే స్టేషనుకైనను ఉచితముగా డిలివరీ చేయబడును.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు:

బొంబేఫోనో అండ్ జనరల్ ఏజెన్సీ.

టెలిగ్రాం "Primaphone" ౪౧౭—౨౦—౨౨. కాల్బాదేవిరోడ్, బొంబాయి

పరానుబలము, కాశ్మీరపుకళ

మీకు కావలయును

మానవులందరును భాగ్యముగ జన్మింపరు. కాని నిగనిగలాడు దేహముతో అనయపుష్టితో హాయిగనుండుట నవరము. అందులకై ప్రతిప్రాణియు ప్రయత్నింపవలయును.

౨. దేహమందు ఉష్ణరక్తము ప్రవహించుచో దేహమునకు ఆరోగ్యము ప్రాణికి ఆనందము, జీవితముయెడల ఉత్సాహము ఉండగలదు. జీవాధారమగు ఉష్ణరక్తమునువృద్ధిచేయుటకు అమృత మొక్కటియే సరియైనసాధనము.వీరికిని పారప్రోలునరములు, బలమగు కండరములు నిచ్చు అమృతను సేవించుడు.

ఇది అన్ని మందులషాపులలో దొరకును.

టానిక్కులు "సద్వైద్యశాల; నంజనగూడు" తైలములు

నంజనగూడు పండ్లపొడి

జీవసుధ మహాసౌభాగ్యగుళిక చ్యవనప్రాశ

డిపో: యజ్ఞయ్యగారిమేడ [స్టాకుంచుకొనువారు] హైదరాబాదు, సికింద్రాబాదు, హన్మకొండలో గలరు.

పరిశ్రమాభివృద్ధి ప్రయత్నములు

గ్వాలియరుసంస్థానమందు వివిధరూపముల బంగారుజరీముద్రలుగలబట్టలను చేయు చేతిపరిశ్రమకు సహాయముచేయుటసాధ్యమగుగా, ఎంతవరకుఅనువట్టివిషయములను పరిశోధించుటకై ఒకకమిటీయేర్పరుప బడియుండెను. ఆకమిటీసభ్యులు కాశీలోను, కలకత్తాలోను, డక్కాలోను అట్టిపరిశ్రమ యెట్లు నిర్వహింపబడుచున్నవో కనుగొనుటకై అక్కడికిపోయి వారి ఖర్చులన్నియు గ్వాలియరు సంస్థానమువారే భరించెదరు,

మైసూరులోపట్టుపరిశ్రమను అభివృద్ధి చేయుటకై మైసూరుప్రభుత్వమువారు ఒకసంఘమును ప్రత్యేకముగనేర్పరచినారు. అందులో రమందిఅధికారులు లామంది అనధికారులు.

మైసూరులో ఫ్యాక్టరీలలో పనివారు వారమునకు ౫౪గంటలు మొత్తముమీదపనిచేయునట్లుచేయుటకై మైసూరుప్రభుత్వమువారు ఆరాష్ట్రమందలి కార్ఖానాల శాసనమును సవరింపదలచి యున్నారు.

కాశ్మీరసంస్థానములో కుండలుచేయుపరిశ్రమను బాగు చేయుటకై దర్బారువారుఇరువురు కాశ్మీరీలకు సుంకములను తగ్గించుటయేగాక యంత్రములనుకొనుటకు అప్పులనుగూడ నిచ్చినారు

కాశ్మీరసంస్థానములో ప్రభుత్వమువారు వివిధలోహములుయొక్క ఔక్కడదొరకునో పరీక్ష చేయుచున్నారు అల్యూమినియంకనబడినదట. దానిశుద్ధిచేసి వ్యాపారమైన శిలకుబజారులోఅమ్మునట్లుచేయగల కంపెనీలకు బహుమతినిచ్చునట్లు ప్రభుత్వమువారు ప్రకటించినారు. తుత్తినాగము లోహముకూడదొరకినది. దానినిశుద్ధిచేసి సరియైనధరకు అమ్మవీలగునట్లుచూచుటకై తాతాకంపెనీవారికి చెప్పబడినది. పెట్రోలియందొరకుతావులకై వెదకుచున్నారు. బంగారుదొరకుచోట్లు కనిపెట్టబడినవి కాశ్మీరపుఉన్నిపరిశ్రమ బాగుచేయుటకై చాలపనిచేయబడినది ముడిసరకులమీదపన్నులనుతగ్గించియు, ముడిసరకులనుండి పారిశ్రామికముగా తయారైన వస్తువులపై సుంకములను హెచ్చించియు సంస్థానమువారు కాశ్మీరరాజ్యమందలిగృహపరిశ్రమలకు ప్రోత్సాహము నియదలచినారు, సరకురకము బాగుండుచో సంస్థానములోని సరకుల నేకొనుచు ప్రభుత్వమువారు చిన్నచిన్నగృహపరిశ్రమలకు ప్రోత్సాహమునిచ్చుచున్నారు, రాజ్యమందు తయారైన సరకులనుఅమ్ముటకుమార్కెట్లసౌకర్యములను యేర్పాటు జేయుటకై శ్రద్ధవహింపబడుచున్నది.

కాశ్మీరమునందలిపరిశ్రమాభివృద్ధినిగూర్చి ఆలోచించుటకు శాశ్వస్థాయిసంఘము యేర్పాటు చేయబడినది.

మైసూరులోనివిద్యావిధానము

మైసూరుసంస్థానమందు ౧౯౩౨౩౩సంవత్సరము జూను నెలనుండి సర్కారిపాఠశాలలలో కన్నడభాషద్వారా విద్య నేర్పుటకేర్పాటుచేయబడినది. పిఠరగతిలోనైనను రెండుమూడుసెక్షనులుండునపుడు ఒకసెక్షనులో అందరునుకన్నడభాష రెండవభాషగాగైకొనువారే ఉండవలెననియు, వారికిఅన్నివిషయములను ఆభాషద్వారానేర్పవలెననియు యేర్పాటుచేయబడినది కన్నడవిద్యార్థులకుమాత్రము చెప్పుకొను పాఠశాలలలో నాలుగవఫారమునుంచి కన్నడభాషద్వారా విద్యనేర్పవలెననియు యేర్పాటుచేయబడినది. ఇతరములైన సెక్షనులలోను పాఠశాలలలోను ఇంగ్లీషుభాషద్వారా విద్య నేర్పబడునట

వృత్తి విద్య

వృత్తివిద్యలునేర్పువిషయమై మైసూరువిద్యాశాఖాధ్యక్షులు ఒకస్కీముకు తయారుచేసినారు ఇదియిప్పుడు ఆచరణలో పెట్ట తగినదా యని పరిశీలించదగినదని ప్రభుత్వము గారు భావించి ఆస్కీమును పరిశీలించుటకు ఒకకమిటీనియేర్పరచినారు

బరోడాలో విద్యాభివృద్ధి

బరోడాలో యీసధ్యవిద్య అతివేగముగవృద్ధిజెందినది. ఈశతాబ్ద ప్రారంభములో ఆరాజ్యమునవిద్యావంతులసంఖ్య నూటికి ౧౦మందిపురుషులును నూటికి ఒక్కరువంతున స్త్రీలునుండిరి ఇప్పుడునూటికి ౩౬మందివంతున పురుషులును ౧౦మందివంతున స్త్రీలునున్నారు.

జయపూరులో జీవహింసానిషేధసంఘము

జయపూరుసంస్థానములో పశువులనుమాంసముగా చంపుటను, బ్రతికియున్న పశువుల తోలువలచుటను నిషేధించుశాసనముగలదు. ఇపుడుపశువులయెడ క్రౌర్యము నిషేధించుసంఘముయొక్క శాఖయొకటి యేర్పడినది.

సహకారసంఘములకు ప్రోత్సాహము

సవండివాడి సంస్థానములో ఒక కేంద్రసహకారసంఘము స్థాపింపబడినది. మొదటిసంవత్సరమునకై దర్బారునుండి రూ ౫౦౦౦లు మంజూరైనవి. ఈరెండేండ్లలో ఒకడజను సహకారసంఘములు పుట్టినవి.

యక్సరే ఇన్స్టిట్యూటు

పాటియాలా సంస్థాన ప్రధాన నగరమగు పాటియాలాలో యక్సరే ఇన్స్టిట్యూటు (శరీరములోపలి భాగమందు యొక్క దయేలోపమున్నది కనుగొనుటకై ఆ లోపలిభాగమునంతియు ,,యక్సరే'' అను సాధనము నుపయోగించి ఫోటో దీసికొందురు. అయక్స్యయంత్రము యుండుసందుకు ,,యక్సరే యిన్స్టిట్యూటు అనిపేరు) యేర్పాటుచేయబడినది. ఘనతవహించిన పాటియాలా మహారాజాగారు ,,రాజకుమారి సుకేందర్ కుమారి'' మెమోరియలుఫండునుండి రూ ౫౨౦౦౦ మంజూరి చేయబడినవి ఆడికట్టుటకు మొత్తముఖర్చురూ౬౨౦౦౦లు

ఆర్థికదుస్థితి ప్రజాభివృద్ధి నడ్డపెట్టరాదు

రాజకోట సంస్థాన శాసనసభయొక్క రవ సమావేశప్రారంభోత్సవము జరుపుచు రాజకోట ఠాకూర్ సాహెబు ——యీసారి వర్షములు కురియనందువలన సంస్థానాదాయము, వ్యవసాయకుల ఆదాయము తగ్గెననియు, అందువలన అంతవలన ప్రజల అభివృద్ధికై జరుగవలసినపనులు సంకోచింపజేయబడనక్కరలేదనియు చెప్పిరి.

అల్వారులో గలభాచే మిరియాలలాభము

అల్వారులో రెండేండ్లక్రిందటజరిగినగలభా సర్వజనవిదితమే ఆగలభాపర్యవసానముగా అల్వారువరాజాగారు వెడలిపోవు చ్చుకొని తర్వాత ఆ గలభాచేసిన మియోలుపొందిన లాభములుకొన్ని యిదివరకే తెలుపబడియున్నవి సేవలలో కొన్నిస్థలములవారికి ప్రత్యేకించి ఉద్యోగము పెట్టబడియుండెను. ఇప్పుడువారికి విద్యాసౌకర్యములు చేయుటకై అల్వారు ప్రభుత్వమువారు యత్నించుచున్నారు ప్రతిరాలో ఒక మాధ్యమికపాఠశాల ఉన్నతపాఠశాలగ చేయబడినది. రామఘడులో కొత్తగా ఒక మాధ్యమికపాఠశాల యేర్పరుపబడినది.

అల్వారుకు క్రొత్తగా యేర్పరుచబడిన పురపాలకసంఘముయొక్క ప్రారంభోత్సవమును ప్రధానమంత్రియగు వీరీగారు నవంబరు ౧౪తేది జరిపిరి. యీపురపాలకసంఘమందు ౨౫ మంది సభ్యులుగలరు అందులో నలుగురు అధికారసభ్యులు.

మద్రాసులో చేతిమగ్గముల పరిశ్రమాభివృద్ధికి సహాయము

చెన్న రాష్ట్రమున సహకారపద్ధతుల ననుసరించి చేతిమగ్గముల పరిశ్రమ అభివృద్ధిచేయు నిమిత్తముగాను రాబోవు సంవత్సరమునకై ఇండియా ప్రభుత్వమువారు మదరాసు ప్రభుత్వమునకు రు ౨,౬౫,౦౦౦ల గ్రాంటు నొసగియున్నారు. యీ సంవత్సరములో మిగతయుండు నిలవ పైలెక్కకు సరిపోవు మొత్తము నొసగబడును.

గ్రామస్థుల ఋణభాగములరద్దు

పిరోజాని బలఘాటు, ఖుర్దె, నరసింగపూరు, మేకర్, కేలాపూరులలోని ప్రజల ఋణభారముతగ్గించుటకు పరిష్కార సంఘములు కృషిసల్పుచున్నవి ఉభయుల సమ్మతిననుసరించి ఋణములో కొంతభాగము రద్దుచేయుచున్నారు. రు. ౨౪౯౦౦౦ ఋణములో రు ౧౩౨౦౦౦ రద్దుచేసిరి

మహిషాసురుని పోలీసులు పట్టుకొనట

నాగపూరు అక్టోబరు ౩౧

మధ్యరాష్ట్రములలో నాగపూరుకు చెరువనున్న నందగిరిగ్రామమున సుధాముడు, సదాశివుడు అనువారిద్దరు కలిసి ప్రజలనువంచించి ధనముగడించుటకొక యుక్తి పన్నిరి. సుధాముడు మహిషాసుర వేషమును ధరించెను. సదాశివుడు గ్రామములోనికి వెడలి „మనగ్రామమునకు మహిషాసురుడు వచ్చినాడు. వానికి యద్భుతశక్తులున్నవి ప్రజలు వానికి సేవజేసినచో సమస్తవ్యాధులను కుదుర్చునని ప్రజలకు బోధించెను. ఊరిబయట నొకచోట ముగ్గులుకొట్టి నొకగిరిగీసి దాని మధ్యను కలియుగమహిషుడు కూర్చుండెను. చాలమంది స్త్రీలును, పురుషులును వచ్చిరి. „మీరెవ్వరును గిరిదాటి లోనికి వెళ్లగూడదు. వెళ్లినచో వెంటనే మరణము సంభవించును. పదిరూపాయల కట్నము చెల్లించినవారికి మాత్రమే చికిత్స చేయబడు"నని సదాశివుడు చెప్పెను. సుధాముడు కల్లనిగుడ్డలను కట్టుకొనెను. ఒకస్త్రీ ౧౦రూపాయలు నిచ్చెను. మహిషాసురుడామెకు చికిత్స చేయుచుండెను. అంతలో పోలీసువారు రాగా సేవించకులిద్దరు పరుగిడసాగిరి. పోలీసువారు వారినిపట్టుకొనిరి. గుట్టుబట్టబయలైనది. కేసుపెట్టిరి. వారిరువురికి చెరియొక సంవత్సరము కఠినశిక్ష వేయబడెను.

చేతులుకాళ్లు బంధించుకొని ౬౨ గంటలీదుట

ప్రపంచములో యీతలోన నసమానులని ప్రఖ్యాతివహించిన ప్రఫుల్లఘోషుగారు చేతులు కాళ్లకు బంధనములతో ౬౨గంటల లీదుటకు ౬వ తేదీ రంగూనులో ప్రయత్నముచేయుదురు ఇచ్చటి రాయల్ లేక్లోనే గత వత్సరము ౪౯గంటల ౨౪ నిమిషములు, నిరంతరముగా యీది ప్రపంచమున సందరిని మించగలిగిరి.

ఇచ్చటినుండి ఘోషుగారు, జపానుకుపోయి, తమకౌశలమును ప్రదర్శింతురు.

మృగమా, మనుష్యుడా?

యుగోస్లేవియా చేరువనున్న ఒక ఆడవిలోనికి వేటాడుటకు కొందరువెళ్లి ఒకచెట్టుమీద యొకవింతమృగము కనపడెను. వారిలోనొకరు తుపాకిప్రేల్చెను. ఆజంతువు క్రిందపడెను. వారు దగ్గరకువెళ్లిచూచిరి. అతడు ౧౫,౧౬యేళ్ల వయసుగలయొక యువకుడు అతనికి గుండుదెబ్బ తగులలేదు గానిభయము వలన క్రిందపడెను. అతనికి భాషయును తెలియదు. దిగంబరుగానుండెను. ఒంటినిండ పెద్దవెంట్రుకలు మొలచినవి ఒంటినిండ ప్రబుకయుండెను. అతడు చెట్లవేళ్లను తెక్కి తల్లిదండ్రులు చిన్నప్పటినుండియును యడవిలోనే నివసించుచుండెను

నైజాంవిశ్వబ్రాహ్మణ యాత్రికులకన్న దానము

శ్రీశైల పంచక్రోశపుర క్షేత్ర దేవస్థానమునకువచ్చు నైజాం విశ్వబ్రాహ్మణ యాత్రికులకు ధర్మసత్రము అన్న దాన కైంకర్యము భావనామసం॥ కార్తీక శు॥ ౧౫ మొదలు ఈ సం॥ పూర్తిగా జరుపబడును

ఇట్లు

శ్రీ శైల ప్రసన్న విశ్వబ్రాహ్మణ సంఘం
౨౧౫౭ శాఖ దక్షిణ హైదరాబాదు

ఇష్తెహారం.

మజుముయె మహకమే తాలుకుదారి సమస్థాన్ అమరచింత

జిల్లా మహబూబునగరు వాక్కె చ ౨౭ ఆజూరు ౧౩౪౪ ఫసలీ.

యిందువల్ల సమస్తజనులకు తెల్యచేయటము యేమనగా ఈసంవత్సరము సన్న ౧౩౪౯ ఫసలీ అమరచింత సమస్థానంలోవుండె అమ్మాపురం గ్రామమునందు చాలప్రసిద్ధిజెందిన శ్రీ కురుమూర్తి స్వామి వుత్సవము యీ భవనామసంవత్సర కార్తీకశు॥ ౫ లకుసరియగు తారీఖు ౭ దై సన్న ౧౩౪౪ ఫ. ఆదిత్యవారం ప్రారంభముఅయ్యి మూడురోజులు ౭ వ తారీఖుమొదలుకొని ౯ వ తారీఖు దై సన్న ౧౩౪౪ ఫ. వరకు శ్రీ స్వామివారి శేవ వెళ్లగలదు. మరిన్ని ౯ తారీఖు సన్న ౧౩౪౪ ఫ. రోజు వుద్దాలుకాగలదు. జాతర మొదలుఅయిన రోజునుంచి (౧౫) పదిహేనురోజులవరకు కాగలదు. యీజాతరలో పశువులు, మరిన్ని నూలుబట్టలు, పట్టుబట్టలు, గొంగళ్లు యితరత్రవస్తువులు అమ్మకొనట వుండగలదు. మరిన్ని భక్తాగ్రేసరులు, బేపారీలు ఒకవారము ముందునుంచి వస్తువుంటారు. యిదిగాక యీజాతరలో పశువులయొక్క నుమాయిషుకూడ యేర్పాటు అయ్యివున్నాది. యిదేగాక వ్యవసాయసంబంధమైన వుపన్యాసముకూడ కాగలదు.

౨. అమ్మాపురం జాతరచోట అరోగ్యముగ యున్నది. జాతరయొక్క మైదానంలో దేవాలయం వుండబడినది. చాల విశాలముగ యున్నాది. మరిన్ని గ్రామంబైట వున్నాది.

౩. అమ్మాపురం జాతరకు రావటముకు కురుమూర్తి యిస్టేషన్ ముఖ్యమైవున్నది. జాతర సమయమందు యిస్టేషన్‌కు వచ్చిపోయేవారలకొరకు సర్వేసుమోటరుబండికూడ వర్పాటు చేయబడియున్నది.

౪. తౌవూన్ మొదలగుజాడ్యములు వుండబడిన ప్రదేశమునుంచి మరిన్ని ౧ మహబూబునగరు ౨ ముఖ్యలనుంచి జనులురావటముకు యత్నింపకూడదు.

౫. జాతరలో నక్కిముట్టి, జూదము, పోటిగెల్పుట సంబంధమైన ఆటలకొరకు అజ్ఞనొసంగుటము కాదు. ఒకవేళ ఈస్థితిజర్గినట్టయితే జూచి తప్పక కారువాయి చేయబడును. ఫక్తు.

మొహమ్మదు బదురోద్దీన్
తాలూకుదారు సమస్థాన్ అమరచింత.

ప్రకటన.

యిందుమూలముగా మీకు తెలియచేయునది యేమనగా జె. సత్యనారాయణగారు, స్పెషల్ రిప్రజెంటెటివ్, సికింద్రాబాద్. వారిని కంపెనీ సెర్విసెస్‌నుంచి ౧౯-౭-౩౮ నుంచి తీసివేయడమైనది గనుక కంపెనీ సంబంధమైన వ్యవహారములు వారితో జరుపుటగాని, కంపెనీ సంబంధమైన ద్రవ్యము వారికి యిచ్చుటగాని చేయకూడదు.

బి. నరసింహం,
మేనేజరు.

గోలకొండపత్రికా కార్యాలయమున వెలకుదొరుకు గ్రంథములు

హిందువుల పండుగలు	1-8-0
ఉచ్ఛ్వల విషాదనాటకము	0-12-0
కృష్ణార్జున సంవాదము	0-6-0
నంఘోద్ధరణ	0-6-0
కర్నూలురాజ వంశావళి	0-2-0
కృష్ణాలహరి	0-1-0
సుధాలహరి	0-2-0
శ్రీశికంటిరామ శతకము	0-1-0
బమ్మెరపోతనామాత్యవిజయము (హరికథ)	0-1-6
రఘునాథ	0-1-0
చారుమీనారు	0-1-0
పంచముల చరిత్ర	0-3-0
హాలీకల్లారు జంత్రి	0-2-0
కౌల్లు కబూలియ్యతులు 100 కి	2-0-0
ప్రాంసరీనోట్లు "	2-0-0

వలయువారు;—
గోలకొండపత్రికాలయము తూపుబజారు
హైదరాబాదు (దక్కన్).

REG. No. N. 45 **Reg. No. M. 2185**

STAMP

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K. Balakrishna Reddy